**WANTED REPORTER**

వాయిస్ టుడే దిన పత్రికకు మరియు వాయిస్ టుడే ఛానల్‌కు జిల్లా ఇన్చార్జిలు, నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మున్సిపల్, మండల్ రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి

7386416560, 9491006518

వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఏప్రిల్ 20, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రాష్ట్రంలో రెండు కాంగ్రెస్‌లు: హరీశ్‌రావు

**జహీరాబాద్:** రాష్ట్రంలో రెండు కాంగ్రెస్ పార్టీలు నడుస్తున్నాయని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఒకటి రాహుల్ గాంధీ కాంగ్రెస్ అయితే, మరొకటి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌గా వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి ఒరిజినల్ కాంగ్రెస్ కాదని, రేవంత్ ఎజెండా వేరు, రాహుల్ ఎజెండా వేరుగా ఉందన్నారు. గుజరాత్ మోడల్‌ను పీఎం మోదీ ఎదుట రేవంత్ పొగిడారని, రాహుల్ మాత్రం గుజరాత్ మోడల్ డొల్ల అని విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తున్నారని, ఆయన రాజకీయ పునాదులు ఆర్ఎస్ఎస్‌తో ఉన్నాయని ఆరోపించారు.

# మా వారిని టాచ్ చేస్తే మసే




### కేసీఆర్.. లెక్కపెట్టుకోండి
### మీ ఎమ్మెల్యేలు ఎందరున్నారో
### రోజూ సాయంత్రం సరిచూసుకోండి
### కాంగ్రెస్ శాసనసభ్యుల
### చుట్టూ హైటెన్షన్ వైరు లాంటి నేనున్నా
### కాంగ్రెస్ గెలవకుండా భాజపా, భారాస కుట్ర
### మహబూబ్‌నగర్, మహబూబాబాద్ సభల్లో సీఎం

**మహబూబ్‌నగర్, మహబూబాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే సహించేది లేదని.. భారాసలో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారో కేసీఆర్ ప్రతిరోజూ సాయంత్రం లెక్కపెట్టుకోవాలని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదని.. మరో పదేళ్లపాటు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని గుర్తుపెట్టుకోవాలని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా మాజీ సీఎం తీరు మారలేదన్నారు. 'కాంగ్రెస్ ఎమ్మెల్యేలంటే.. గతంలో మాదిరి గొర్ల మందలోకి వచ్చి ఒక్కో గొర్రెను తీసుకెళ్లిపోయినట్లు అనుకుంటున్నారేమో! కాంగ్రెస్ ఎమ్మెల్యేల చుట్టూ హైటెన్షన్ వైరు లాంటి రేవంత్‌రెడ్డి కాపలా ఉన్నాడు.. మా ఎమ్మెల్యేల్ని టచ్ చేస్తే మాడి మసైపోతారు' అని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఉదయం మహబూబ్‌నగర్‌లో వంశీచంద్‌రెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని క్లాక్‌టవర్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఆ తర్వాత మహబూబాబాద్‌లో బలరాంనాయక్ నామినేషన్ అనంతరం సాయంత్రం నిర్వహించిన జనజాతర బహిరంగ సభలోనూ సీఎం మాట్లాడా రు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మహబూబా బాద్ సహా రాష్ట్రంలోని 14 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దిల్లీలో మోదీ, ఇక్కడ కేసీఆర్ కలిసి తెలంగాణకు అన్యా యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రత్యక్షంగా కొట్లాడితే సీట్లు రావని.. ఆ ఇద్దరూ చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ గెలవకుండా భాజపా, భారాస ఒక్కటై కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ని ఓడించామని, ఇప్పుడు మోదీని ప్రజలు ఓడించాలని కోరారు.

**వంద రోజులకే దిగిపొమ్మంటారా?**

భారాస విస్తృతస్థాయి సమావేశంలో గురువారం కాంగ్రెస్‌ను ఉద్దేశించి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. "చిటికె వేస్తే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భారాసలోకి వస్తారా? ఇంకా ఎన్నిరోజులు ఇలా మాట్లాడతారు. మీరు చెప్పే కథలకు కాలం చెల్లింది. మీ ఎమ్మెల్యే లు ఎంతమంది ఉన్నారో ఇక ప్రతిరోజు సాయం త్రం లెక్కబెట్టుకోండి" అని సవాల్ విసిరారు. ఇప్పుడున్నది అప్పటి కాంగ్రెస్ కాదని, తమ ఎమ్మెల్యేల జోలికి వస్తే మాడిమసైపోతారంటూ - 2వ పేజీలో



# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లవి అవినీతి ప్రభుత్వాలు

### కేంద్రంలో గత పదేళ్లలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

**రాంగోపాల్‌పేట్ /సికింద్రాబాద్/ఖమ్మం:** తెలంగాణ ఏర్పడితే నీతివంతమైన పాలన అందుతుందని ప్రజలు ఆశించారని, కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిమయంగా మారాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి అవినీతి కూడా జరగలేదని, తమది అవినీతి రహిత ప్రభుత్వమని అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ప్యాట్నీ సెంటర్‌లో నిర్వహించిన విజయసంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కేంద్రంలో ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందో అప్పుడు అవినీతి పెరిగిపోయిందని, ఆ పార్టీ నాయకుల మీద అవినీతి కేసులు నమోదై మంత్రులు కూడా జైలుకు వెళ్లారని ఆయన గుర్తుచేశారు. కానీ బీజేపీ అధికారంలో వచ్చిన పదేళ్లలో ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. ఎంతో మంది బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని పెంచి పోషించి రాష్ట్రాన్ని దోచుకుందని ఆయన ధ్వజమెత్తారు. కాగా, కిషన్‌రెడ్డికి మనుషులు మాత్రమే తెలుసని కులం, మతం, రంగును ఆయన చూడరని, ఇన్నేళ్ల రాజకీయాల్లో ఎలాంటి అవినీతి మరక ఆయనకు అంటలేదని అన్నారు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాల నుంచి కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

**పదేళ్లలో పది లక్షల కోట్లు ఖర్చు పెట్టాం: కిషన్‌రెడ్డి**

గత పదేళ్ల కాలంలో తెలంగాణ అభివృద్ధి కోసం రూ.10 లక్షల - 2వ పేజీలో

# కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు!



### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయిన ప్రకాశ్‌గౌడ్!

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు మళ్లీ మొదలవుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ హస్తం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఆయన కలిశారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన సీఎంను కలిశారు. ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారని, శనివారం తన అనుచరులతో కలిసి ఆయన అధికారికంగా పార్టీ లో చేరతారని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు బీజేపీ నేత, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయనకు - మిగతా 2వ పేజీలో

# రెండో రోజు 57 నామినేషన్లు

### మంచి రోజు కావడంతో నామినేషన్లు వేసిన ఎంపీ అభ్యర్థులు
### లోక్‌సభ ఎన్నికల కోసం రెండు రోజుల్లో 117 సెట్ల నామినేషన్లు దాఖలు
### భారీ ర్యాలీలు, హంగూ ఆర్భాటాలతో అభ్యర్థుల బల ప్రదర్శనలు

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నామినేషన్లు శుక్రవారం ఊపందుకున్నాయి. ఏకాదశి మంచిరోజు కావడంతో ప్రధాన పార్టీల నుంచి కీలక నేతలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేశారు. మొత్తంగా రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకుగాను.. రెండో రోజున 57 మంది అభ్యర్థులు 69 సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. తొలిరోజున 42 మంది అభ్యర్థులు వేసిన 48 సెట్ల నామినేషన్లు కలిపి.. మొత్తంగా 117 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. భారీ ర్యాలీలు, బల ప్రదర్శనతో..: నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో జనాన్ని సమీకరించి భారీ ర్యాలీలు నిర్వహించారు. హంగూ ఆర్భాటాలతో బల ప్రదర్శన చేశారు. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయానికి వెళ్లే రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. సికింద్రాబాద్‌లో




బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఖమ్మంలో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు నామినేషన్లు వేశారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం నిర్వహించిన సభల్లో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావుగౌడ్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ - మిగతా 2వ పేజీలో




# గరుడ ప్రసాదం.. పోటెత్తిన జనం.. ట్రాఫిక్ నరకం

### మహిళలకు గరుడ ప్రసాదం పంపిణీ చేస్తున్న అర్చకులు
### సోషల్ మీడియా ప్రచారంతో భారీగా తరలివచ్చిన మహిళలు
### వేలాది వాహనాలతో కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్

**మొయినాబాద్, బండ్లగూడ:** చిలుకూరు బాలాజీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుత్మంతుడికి నైవేద్యంగా పెట్టే ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానం లేని మహిళలకు పిల్లలు కలుగుతారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం చేయడంతో శుక్రవారం అనూహ్యంగా భక్తులు పోటెత్తారు. ప్రసాదం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఢిల్లీ, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా తరలివచ్చారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో ఒక్కసారిగా - మిగతా 2వ పేజీలో



# ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరం

### కరెంటు రాకపోతే నా కార్యాలయానికి సమాచారం ఇవ్వండి
### ప్రైవేటు స్కూళ్లలో ఫీజులను నియంత్రిస్తాం
### మీడియాతో ముఖాముఖిలో ఉప ముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్:** పౌరుల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడి వారిని నియంత్రించడానికి గత ప్రభుత్వ పాలకులు ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకున్నారని, అది అత్యంత ప్రమాదకరం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటుచేసిన మీడియాతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "చాలామందిని ఫోన్‌ట్యాపింగ్ ద్వారా బ్లాక్‌మెయిల్ చేసి డబ్బు వసూలు చేశారని పత్రికల్లో - మిగతా 2వ పేజీలో

శ్రద్ధాంజలి



కీ॥శే॥ పెరుక లక్ష్మణ్

జననం:18-05-1947 మరణం: 10-04-2024

మనసునిండా మమతలు నింపి, సంఘములో మాకొక స్థానం నిచ్చి, పది మందిలో పరువు ప్రతిష్ఠలు నిచ్చి, అందరూ ఆనందంగా ఉండాలని ఆలోచించే మీ సద్గుణం ఎందరికో మీరు ఆదర్శం. అందరి హృదయాలలో నిలిచిన మీరు భౌతికంగా మా నుండి దూరమైననా మీ మధురస్మృతులు మా మదిలో సదా పదిలం... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

మీ సంతానము సమర్పిస్తున్న ఆత్మీయ నీరాజనం

భార్య: పెరుక రాజేశ్వరి

కుమారులు - కోడళ్ళు
పెరుక రమేష్ పటేల్ - సుజాత
పెరుక రఘువీణ్ పటేల్ - రమ్య

కూతురు - అల్లుడు
కోల భాగ్యలత - కోల శివకుమార్ పటేల్
మరియు కుటుంబ సభ్యులు

మనుమలు - మనుమరాళ్ళు
పెరుక శ్రుతిక కీర్తి, కోల లిఖిత, పెరుక సుదీక్ష కీర్తి, పెరుక శ్రీహిత కీర్తి, కోలా సాయిపుష్పక్ పటేల్, పెరుక వృశాంక్ పటేల్

ఫోన్: 98480 86146, 90350 66149, 98497 21914

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లవి అవినీతి ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు ఖర్చు చేశామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.719 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, నైతిక విలువలకు కట్టుబడి ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పనిచేశానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలను మరో మారు ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని, అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. రైతులు, మహిళలు, యువతకు ఆ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. తెలంగాణలో 17 స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని, మరో మారు మోదీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి రేపు అనేది లేదని, కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేది బీజేపీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ మంత్రి కృష్ణయాదవ్, ఈటల రాజేందర్, మర్రి శశిధర్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, ప్రేమ్‌సింగ్ రాథోడ్, శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

### కోలాహలంగా నామినేషన్ దాఖలు చేసిన కిషన్‌రెడ్డి

కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం శుక్రవారం కోలాహలంగా సాగింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ నేతలు లక్ష్మణ్ తదితరులతో కలసి కిషన్‌రెడ్డి దంపతులు ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఎస్వీఐటీ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ సభలో మాట్లాడారు. తర్వాత సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయానికి వెళ్లి సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ వేశారు.

# రెండో రోజు 57 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**పలువురు సీనియర్ల నామినేషన్లు..:** శుక్రవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్ నుంచి పోరిక బలరాం నాయక్ (మహబూబాబాద్), గడ్డం వంశీ (పెద్దపల్లి), చల్లా వంశీచంద్‌రెడ్డి (మహబూబ్‌నగర్) ఆత్రం సుగుణ (ఆదిలాబాద్) ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కొప్పుల ఈశ్వర్ (పెద్దపల్లి), బాజిరెడ్డి గోవర్ధన్ (నిజామాబాద్), మన్నె శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్), ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ (నాగర్ కర్నూల్).. బీజేపీ తరఫున బూర నర్సయ్యగౌడ్ (భువనగిరి), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్).. సీపీఎం నుంచి ఎండీ జహంగీర్ (భువనగిరి) నామినేషన్లు వేశారు. పలు నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలతో పాటు బీఎస్పీ, ధర్మ సమాజ్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీలు కాకుండా.. భువనగిరి నుంచి ఇద్దరు, మహబూబాబాద్‌లో ఐదుగురు, నల్గొండలో నలుగురు, పెద్దపల్లిలో ముగ్గురు, మహబూబ్‌నగర్‌లో ఐదుగురు, వరంగల్‌లో ముగ్గురు, నిజామాబాద్‌లో ఆరుగురు చొప్పున నామినేషన్లు సమర్పించారు.

# కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీప బంధువు ఎడ్ల రాహుల్‌రావు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల సమక్షంలో ఆయనకు రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పారు.

**ఎన్నికల క్లైమాక్స్‌లో..:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 20 మంది తనకు టచ్‌లోకి వచ్చారంటూ మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించిన మరుసటిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఒకరు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పార్లమెంటు ఎన్నికల ఫలితాలను బట్టి పార్టీలోకి చేర్చుకోవాలనే భావనతో సీఎం రేవంత్ ఉన్నారని, కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీఆర్ఎస్‌లోకి వెళ్తారనే కోణంలో కేసీఆర్ మాట్లాడిన నేపథ్యంలోనే.. ఆపరేషన్ ఆకర్ష్‌కు ఆయన పదును పెట్టారని గాంధీభవన్ వర్గాలు చెపుతున్నాయి. ఈ నేపథ్యంలో జీ హెచ్ఎంసీకి చెందిన మరో నలుగురైదుగురు ఎమ్మెల్యేలు కూడా టచ్‌లో ఉన్నారని, లోక్‌సభ ఎన్నికలకు ముందే వారు పార్టీలోకి చేరతారని కాంగ్రెస్ నేతలు చెపుతున్నారు. ఓ మాజీ మంత్రి కూడా ఈ జాబితాలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

### బీఆర్ఎస్‌కు వైరా మాజీ ఎమ్మెల్యే గుడ్‌బై

**వైరా:** ఖమ్మం జిల్లా వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చే శారు. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ పంపించారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆయ న ఆనాటి బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌పై విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరగా, గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆయనకు కాకుండా మళ్లీ మదన్‌లాల్‌కే టికెట్ కేటాయించింది. మదన్‌లాల్ ఓడిపోయినా.. వైరా ఇన్‌చార్జిగా ఆయననే ని యమించడంతో పార్టీలో తనకు సరైన గౌరవం లభించడం లేదని రాములు నాయ క్ సన్నిహితుల వద్ద వాపోయారు. ఈ నేపథ్యంలో ఎంపీలు వద్దిరాజు, నామా తదితరులు రాములు నాయక్ ఇంటికి వెళ్లి తగిన గుర్తింపు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఆయన బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కాగా కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పినట్లు తెలిసింది.

# గరుడ ప్రసాదం.. పోటెత్తిన జనం.. ట్రాఫిక్ నరకం

(మొదటి పేజీ తరువాయి)

గందరగోళం నెలకొంది. వేకువ జామున 4 గంటల నుంచే వాహనాలు భారీ సంఖ్యలో రావడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. మూడు నాలుగు గంటల పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుని, ఎండలో కాలినడకన ఆలయానికి చేరుకున్న భక్తులకు క్యూలైన్లు ఎక్కడ ఉన్నాయో..? ప్రసాదం ఎక్కడ పంపిణీ చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఆలయ ప్రాంగణంలోనికి మహిళలను మాత్రమే అనుమతించడంతో పురుషులు బయటే ఉండిపోయారు.

**చేతులెత్తేసిన పోలీసులు:** ప్రసాదం కోసం పోటెత్తిన మహిళలను నియంత్రించడంలో ఆలయ సిబ్బంది, పోలీసులు చేతులెత్తేశారు. క్యూలైన్లలో తోపులాటలు జరగడంతో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. వీరిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కానీ వచ్చిన వారిలో సగం మందికి కూడా అందలేదు. దీంతో కొంత మంది మహిళలు నిరసన చేపట్టారు. గరుడ ప్రసాదం కొరతపై భక్తుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైన నేపథ్యంలో బ్రహ్మోత్సవాలు జరిగే వారం రోజుల పాటు ప్రసాదం ఇస్తామని, వారం రోజుల్లో ఎప్పుడైనా వచ్చి తీసుకోవచ్చని ఆలయ అర్చకులు తెలిపారు. గరుడ ప్రసాదం కోసం ఏటా సుమారు నాలుగు నుంచి ఐదు వేల మంది వచ్చేవారు. ఈసారి రెండింతలు వస్తారని భావించాం.. కానీ ఇంతమంది వస్తారని ఊహించలేదని ఆలయ అర్చకులు రంగరాజన్ తెలిపారు.

# ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పోస్టులిస్తాం

**లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి**

**సీపీఎంకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన**

**పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్న తమ్మినేని**

**కానీ భువనగిరి స్థానంలో తమకు మద్దతివ్వాలని వినతి**

**అది కూడా కాంగ్రెస్‌కే ఇవ్వండి.. పదవులిస్తామన్న భట్టి**

**నేడు తుది నిర్ణయం**

**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే సీపీఎంకి ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీనిచ్చారు. ఈ మేరకు భట్టి శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యు లు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డితో భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాలకు పైగా పలు అంశాలపై చర్చించిన మీదట ఎట్టకేలకు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి



ప్రయాణించాలని ఆ రెండు పార్టీలు అంగీకారానికి వచ్చాయి. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి పార్టీ ఆదేశాల మేరకు సీపీఎం కార్యాలయానికి వచ్చానని, ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేద్దామని కోరానని చెప్పారు. ఇరు పార్టీల పరంగా అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. ఇరు వురి అభిప్రాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి శనివారం ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి వచ్చామని అన్నారు.

### భువనగిరి స్థానంలో మద్దతు ఇమ్మన్న సీపీఎం

భువనగిరి స్థానానికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని సీపీఎం నాయకులు భట్టిని కోరారు. మిగిలిన 16 స్థానాల్లో తాము మద్దతిస్తామని తెలిపారు. అయితే భువనగిరి స్థానంలో కూడా తమకే మద్దతు ఇవ్వాలని భట్టి కోరారు. అందుకు తాము ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు.

### భట్టి రావడం హ్యాపీ.. కానీ రేవంత్ అలా మాట్లాడకూడదు: తమ్మినేని

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పార్టీ కార్యాలయానికి రావడం, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలంటూ కోరడం సంతోషకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇది తమ ఆలోచనలకు అనుగుణంగానే ఉందన్నారు. సీట్లు, మద్దతు విషయంలో భట్టితో మాట్లాడామని చెప్పారు. భువనగిరి మినహా మిగతా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరం

కూడా వచ్చింది. ఇలాంటివి ఏ పాలకులు చేసినా ఖండించాల్సిందే. మిగతా వారికన్నా తెలంగాణ సమాజం భావస్వేచ్ఛను, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని ఎక్కువగా కోరుకుంటుంది. గత ప్రభుత్వం వ్యక్తిగత జీవితాల్లో, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల్లో కూడా చొరబడింది. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం, కర్మ మాకు లేవు. అందరూ సర్వస్వతంత్రంగా బతకాలని మేం కోరుకుంటున్నాం. వారి ఆలోచనలే మిగతావారికి ఉంటాయని ఊహించుకుని భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి చాలా మంచిపనులు చేస్తున్నారు. ఆయన ప్రధాని మోదీని కలిశారని కావాలని రాజకీయ అభాండాలు వేస్తున్నారు. ఇలా ఆరోపణలు చేసేవారికి పరిపక్వత లేదనుకుంటున్నాం. రుణమాఫీ గురించి స్పష్టత ఉంది. వంద రోజుల్లోనే చేస్తామని చెప్పలేదు. ఆర్థిక పరిస్థితిని చూసుకుని తప్పకుండా రుణమాఫీ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఈ నెల 15 వరకు ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల రాయితీలు కలిపి మొత్తం రూ.66,507 కోట్లు ఖర్చు పెట్టాం.

### ఫేక్ న్యూస్ సృష్టించేవారిపై కేసులు

కరెంటు కోతలు విధిస్తున్నారని సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వ్యాపింపజేసేవారిపై కేసులు పెట్టాలని విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలకు గట్టిగా సూచించా. ఎవరికైనా కరెంటు రాక ఇబ్బందులుంటే సీఎండీలకు గానీ, నా కార్యాలయానికి గానీ సమాచారం ఇస్తే వెంటనే సరిచేస్తాం. కోతలు విధిస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై విచారణ చేయిస్తే వాటిలో నిజం లేదని తేలింది.

### తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు పెడతాం

గత భారాస ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు కట్టే కార్యక్రమాన్ని మాకు అప్పగించింది. మేం ఆ పనిలో ఉన్నాం. విద్య, వైద్యం మా ప్రభుత్వానికి ప్రాధాన్య రంగాలు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు పెడతాం. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణపైనా దృష్టి పెట్టాం. మొత్తం స్టడీ చేయాలని, నియంత్రించాలని అధికారులకు చాలా స్పష్టంగా చెప్పాం.

### నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం

నీటి వనరుల్లో అన్యాయం జరుగుతుందనే ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడాం. నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. కోడ్ తర్వాత ఆ ప్రకారం మా నిర్ణయాలు ఉంటాయి. వానాకాలంలో పడిన వర్షపు నీటిని గత ప్రభుత్వం కాపాడలేదు. అలా చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే కరవు అని ఇప్పుడు కొందరు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను కలిపి చేపట్టాలి. గతంలో కాంగ్రెస్ పాలనలో ఇలాగే జరిగింది. కానీ మధ్యలో మిడిమిడి జ్ఞానంతో, న్యారో మైండ్‌తో వచ్చిన రాజకీయ పార్టీలు అలా చేయకపోవడం వల్ల ఇప్పుడు సమస్యలు వచ్చాయి. రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇవ్వాలని సంకల్పించాం. మానవ వనరులను సక్రమంగా పెంచి పోషిస్తే వారి ద్వారా లెక్కలేనంత ఆదాయం వస్తుంది. కొంతమంది లోతుల్లోకి పోకుండా సంక్షేమానికి నిధులు దుబారా చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. మా పథకాలు పేదలను ఆర్థికంగా నిలబెట్టడానికే తప్ప ఎవరో కొందరు వ్యక్తులకు దానం చేయడానికి కాదు.

### కేంద్రం నుంచి రూ.10 లక్షల కోట్లు వచ్చిందన్నది పచ్చి అబద్ధం

కేంద్రం నుంచి గత పదేళ్లలో రూ.10లక్షల కోట్లు వచ్చినట్లు కొందరు చెపుతున్న మాటలు పచ్చి అబద్ధం. వచ్చింది రూ.3.70లక్షల కోట్లే. అవీ మనకు హక్కుగా రావాల్సినవే. గత భారాస ప్రభుత్వం దిగిపోయేటప్పుడు రూ.3,690 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని మాకు అప్పజెప్పింది. మరి రైతుబంధుకు కేటాయించిన రూ.7వేల కోట్లు ఏమయ్యాయి? మీరే(కేసీఆర్) తిన్నారా? ఎవరి దగ్గర ఉన్నాయో ప్రజలకు చెప్పండి. ఎన్టీపీసీని విస్మరించి యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణాలను ఎవరి ప్రయోజనాల కోసం ప్రారంభించారు? రాష్ట్రానికి కొత్త విద్యుత్తు పాలసీ తెస్తాం. గత ప్రభుత్వం చేసిన పాత బాకీలకు కిస్తీల కింద నాలుగు నెలల్లో రూ.26,374 కోట్లు చెల్లించాం. ఎవరెన్ని కుట్రలు చేసినా మా ప్రభుత్వానికి ఐదేళ్ల దాకా ఢోకా లేదు. రైతుల ఆత్మహత్యలు అనేవి నిరాధారమైన ఆరోపణలు మాత్రమే. 65 లక్షల మందికి రైతు భరోసా కింద రూ.5,575 కోట్లను జమ చేశాం" అని భట్టి విక్రమార్క చెప్పారు.

# ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు కేసీఆర్ బస్సు యాత్ర



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టనున్న బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 22 నుంచి మే 10వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ బస్సు యాత్ర అనుమతి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌ను బీఆర్ఎస్ నాయకులు కే వాసుదేవా రెడ్డి శుక్రవారం కలిశారు. బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. ఈ నేపథ్యంలో యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి కోరారు.

**కాగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ..** బీర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే ధ్యేయంగా కేసీఆర్ లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్‌స హయాంలో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించేలా ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారం కోసం ఈనెల చివరి వారం నుంచి బస్సు యాత్ర చేయనున్నారు, సాయంత్రం సమయాల్లో ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో రెండు, మూడు చోట్ల రోడ్‌షోలు ఉండనున్నాయి. రెండు, మూడు వారాల పాటు జరిగే ఈ బస్సు యాత్రలో భాగంగా ఉదయం పూట పంట పొలాలు, కల్లాలు, కొనుగోలు కేంద్రాల సందర్శనతోపాటు వివిధ వర్గాలతో భేటీ అవుతారు. బస్సుయాత్రలో తన వెంట వచ్చే బృందానికి బస ఏర్పాట్లు చేయాలని పార్టీ నేతలకు సూచించారు. సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లలో లక్ష మందితో మినీ సభలు కూడా ఏర్పాటు చేద్దామన్నారు.

# మా వారిని టచ్ చేస్తే మసే!

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. "ఆరు గ్యారంటీల్లోని హామీల్లో ఐదింటిని వంద రోజుల్లో అమలు చేశాం. వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేయడం లేదని, కుర్చీలోంచి దిగిపోవాలని కొందరు అంటున్నారు. కార్యకర్తలు కూర్చోబెడితే ఆ కుర్చీలో కూర్చున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉంటుంది' అని స్పష్టం చేశారు.

**కారు వెళ్లేది తుక్కు దుకాణానికే..** "మొన్నటి ఎన్నికల్లో కారు పార్టీని ఓడించినా ఆయన(కేసీఆర్)లో మార్పు రాలేదు. మరమ్మతులు చేయలేని స్థితిలో కారు ఉంది. కారు కొంచెం ఖరాబ్ అయిందని కేటీఆర్ అన్నారు. మీ కారు వర్క్‌షాప్ నుంచి ఇంటికి కాదు.. తుక్కు దుకాణానికే వెళ్లాలి"

### తెలంగాణ ద్రోహుల పార్టీ భాజపా

"తెలంగాణ ద్రోహుల పార్టీ భాజపా. రాష్ట్రానికి నిధులివ్వలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ వంటి విభజన చట్టంలోని హామీల్ని కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అమలు చేయలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మోదీ, కిషన్‌రెడ్డిలు జాతీయ హోదా ఇచ్చారా? సోనియా గాంధీ మంజూరు చేసిన బయ్యారం ఫ్యాక్టరీని పదేళ్లు పాతరేసిన దద్దమ్మలు భాజపా నేతలు. కాజీపేటకు సోనియాగాంధీ కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే.. దాన్ని మోదీ లాతూర్‌కు తరలించుకుపోయారు. ఐటీఐఆర్, పాలమూరు ఎత్తిపోతల పథకం, మూసీ అభివృద్ధి.. ఇలా అనేక ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నిర్లక్ష్యంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ పార్లమెంటులో అవమానించారు. నేనే ప్రత్యక్ష సాక్షిని. తల్లిని చంపి బిడ్డను బతికించారని అన్నారు. పార్లమెంటు తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారని, ఆ బిల్లు చెల్లదనీ అన్నారు. తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించిన భాజపా నాయకులు..



ఎలా ఓట్లడుగుతారు?

**ఇద్దరు తోడు దొంగల గూడుపుఠాణి:** దిల్లీలో ఉండే మోదీ.. గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ తోడుదొంగలు. గూడుపుఠాణి చేసి.. తెలంగాణ ప్రజల హక్కుల్ని కాలరాశారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు దోచుకుంటుంటే పట్టుకుని కటకటాల్లోకి నెట్టి ఊచలు లెక్కపెట్టించాల్సిన మోదీ ఏం చేశారు? కేసీఆర్ ఇచ్చిన కమీషన్లకు కక్కుర్తి పడి.. దోపిడీకి అనుమతి ఇచ్చారు. రైతు వ్యతిరేక చట్టాలు, నోట్ల రద్దు, జీఎస్టీ, ట్రిపుల్ తలాక్, 370 అధికరణ రద్దు.. ఇలాంటి బిల్లులకు పార్లమెంటులో మోదీకి అండగా నిలబడి భాజపా ప్రభుత్వాన్ని గెలిపించింది.. భారాస ఎంపీలు కాదా? మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత తండ్రిని (రెడ్యానాయక్‌ను) ఇటీవలి ఎన్నికల్లో ఇంటికి పంపారు. కవితనూ ఇంటికి పంపించే బాధ్యతను కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు.

**14 స్థానాల్లో గెలిపించండి:** పింఛన్లు ఇవ్వాలన్నా, ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా, పరిశ్రమలు రావాలన్నా.. రాష్ట్రంలోని 14 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించాలి. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో కాంగ్రెస్ న్యాయపోరాటం చేస్తోంది. వర్గీకరణను సాధించే బాధ్యత నాతో పాటు పార్టీ నేత సంపత్‌కుమార్‌ది. పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది.

### రైతుల్ని కాల్చిచంపిన మోదీ

రైతుల ఆదాయాన్ని మోదీ రెట్టింపు చేశారా? రైతుల్ని దిల్లీలో కాల్చిచంపారు. స్విస్ బ్యాంకులో నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తానన్నారు. ఏ ఒక్కరికీ పైసలివ్వని ఆయన మూడోసారి ప్రధాని అవుతారా? రాష్ట్రంలో మేం ఇచ్చిన మాట ప్రకారం.. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూ.22,500 కోట్లతో ప్రారంభించాం. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం. మిగతా కొన్ని కార్యక్రమాలు చేయడానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. సంవత్సరం తిరిగేసరికే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిస్తాం. బీసీల జనాభాను బట్టి నిధులిస్తాం. ఆ బాధ్యత నాది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### రేవంత్‌రెడ్డితో కలిసి వంశీచంద్ నామినేషన్

**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. సీఎంతోపాటు వంశీచంద్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నాగర్‌కర్నూల్ అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ ఏప్రిల్ 19(వాయిస్ టుడే) ప్రజా సమస్యల పరిష్కరిస్తూ సంక్షేమంలో అభివృద్ధి పరుస్తూ పేద ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముందుంటుందని పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ముందుగా కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద వినాయక టెంపుల్ లో పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుండి పాదయాత్ర చేస్తూ కాలనీ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. నాకోసం మీరు ఒక నెల కష్టపడితే మీకోసం



నేను ఐదు సంవత్సరాలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నా అన్నారు. కార్యకర్తల కృషిని పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. త్వరలో ఇందిరమ్మ కమిటీలు వేసి వారికి గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ హయాంలో అన్ని సంక్షేమ పథకాలు ధనవంతులకే చెందాయని, పేదలు నష్టపోయారన్నారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన అల్లాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తామన్నారు. ఎంపీ సీట్లు గెలుచుకోవడం ద్వారా తెలంగాణలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడానికి మార్గం సుగమమవుతుందన్నారు. కూకట్ పల్లిలో 100 పడకల ఆసుపత్రి కాలేజీ, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. సర్వే రిపోర్ట్ లు అన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని, లక్ష మెజార్టీతో ఎంపీ సీటు గెలుస్తామని రమేష్ పేర్కొన్నారు. కార్యకర్తలు ఏమరుపాటుగా ఉండకూడదు అన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కార్యకర్తల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించారు. సమావేశాల్లో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూసాపేట్ లో పార్లమెంటు ఎన్నికల కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు.



## వడ్డెర బస్తి,లోయ నగర్‌లో ఇంటింట ప్రచారం నిర్వహించిన శ్రీ గణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 150 డివిజన్ వడ్డెర బస్తి మరియు లోయ నగర్ లోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను వివరించారు, మే 13న జరిగే కంటోన్మెంట్ బై ఎలక్షన్లో మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శ్రీ గణేష్ ని మరియు పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం లోయనగర్ కు చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని శ్రీ గణేష్ కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పిఆహ్వానించారు.



## మల్కాజిగిరి రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది : ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 19) : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా ప్రతినిధు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పెట్టుబడులు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణంతో హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని పక్కకు పెట్టి బిఆర్ఎస్ నాయకులపై ఎదురుదాడికి దిగుతూ పబ్బం గడుపుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి, కాంగ్రెస్ నాయకులకు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. రాజకీయాల పరమావధిగా ప్రజల సమస్యలను పక్కకు పెట్టి నీచ రాజకీయాలు చేసే బిజెపి, కాంగ్రెస్ పార్టీ లను పక్కకు పెట్టి మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న నివేదిత

### జక్కుల మహేశ్వరుడితో కలిసి నివేదిత ఇంటింటా ప్రచారం



కంటోన్మెంట్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు1 పరిధిలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. పెద్ద తోకట్ట, కంసాలి బజార్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పెద్దవాళ్ల ఆశీర్వాదం తీసుకుంటూ ముందుకు సాగారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత అందించిన సేవలను గుర్తుచేశారు. కంటోన్మెంట్ లో అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదని వివరించారు. గులాబీపార్టీతోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ప్రచారంలో గులాబీశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గులాబీ జెండాల రెపరెపలతో క్యాంపెయిన్ హోరెత్తించారు

## మోడల్ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని వ్యయ పరిశీలకుడు కుమార్ రాకేష్ రాజన్ ఐఆర్ఎస్



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్19 (వాయిస్ టుడే)14- భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని, 048- ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి, కుమార్ రాకేష్ రాజన్ ఐఆర్ఎస్ ను వ్యయ పరిశీలకుడిని నియమించడం జరిగింది. కుమార్ రాకేష్ రాజన్, ఐఆర్ఎస్ వ్యయ పరిశీలకుడు, అన్ని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు, అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ ఆఫీసర్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీక్షణ బృందాలు, అకౌంటింగ్ టీమ్‌లతో శుక్రవారం ఇబ్రహీంపట్నం RDO కార్యాలయంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ, ఇతర పోలీసు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. వ్యయ పరిశీలకుడు అన్ని బృందాలు మరియు అధికారులకు మోడల్ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని మరియు భారత ఎన్నికల కమిషన్ సకాలంలో జారీ చేసిన సూచనలను పాటించాలని ఆదేశాలు ఇచ్చారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, RDO, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరుతెచ్చే అధికారులను ఉపేక్షించం

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 19) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా లోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. డొమెస్టిక్ వాటర్ కనెక్షన్ ఉన్నవాళ్లకు సరైన సమయానికి నీళ్లు సరఫరా కావడం లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి పలువురు తీసుకురాగా, ఆయన శుక్రవారం వాటర్ బోర్డు కార్యాలయానికి వచ్చి అధికారులతో మాట్లాడారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా, డొమెస్టిక్ కనెక్షన్ ఉన్నవాళ్లకు గంటల వ్యవధిలోనే నీటి సరఫరా జరగాలని అధికారులకు సూచించారు. డొమెస్టిక్ కనెక్షన్ల పేరిట కమెర్షియల్ కనెక్షన్ లు ఉన్నవారికి నీటిని సరఫరా చేస్తూ, దందాలు చేసే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా పనిచేస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. స్థానికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తాను ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.





## బస్తీ వాసులకు అండగా నిలుస్తున్న కార్పొరేటర్ బాబా పసియోద్దీన్

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే) బోరబండ వికార్ సెక్షన్ అంబేద్కర్ నగర్ బస్తి అధ్యక్షుడు వెంకటేష్, సతీమణి చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బాబా పసివుద్దీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేష్ సతీమణి కమల ఆత్మ శాంతి కలగాలని భగవంతుని వేడుకుంటున్నాను అని తెలిపారు కార్యకర్తలు ఎవరు కూడా మనోధైర్యాన్ని కోల్పోవద్దని త్వరలో అన్ని మంచి రోజులే ఉంటాయని తెలిపారు అదేవిధంగా వెంకటేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారిలో మనోధైర్యాన్ని నింపారు



## చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2004 బ్యాచ్ సెంథిల్ కుమారన్

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం ఏప్రిల్19 (వాయిస్ టుడే)చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2004 బ్యాచ్ కు చెందిన సెంథిల్ కుమారన్, చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను, ఎన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమార్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. కంట్రోల్ రూమును పరిశీలించారు.



## రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం రెండవ రోజు మూడు నామినేషన్లు

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం ఏప్రిల్19 (వాయిస్ టుడే) పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. BLF ఫ్రంట్ ఆధ్వర్యంలో MCPI(U) పార్టీ అభ్యర్థిగా వనం సుధాకర్, ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ అభ్యర్థిగా ముహమ్మద్ చాంద్ పాషా, భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ప్రతిపాదకులు మేకల భిక్షపతి నామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇరు పార్టీల నాయకులు

### శ్రీ గణేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించిన మైనంపల్లి

కంటోన్మెంట్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ నియోజకవర్గం చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం చైర్మన్ వోదుల అజయ్ కుమార్ , దేవాలయ బోర్డు మెంబర్ మరియు మారేడ్పల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ సదానంద్ గౌడ్ , పెరిమాల వెంకటేశ్వర స్వామి దేవాలయ బోర్డ్ మెంబర్ మరియు వార్డ్-7 ప్రెసిడెంట్ తేజ్ పాల్ , పెరిమాల వెంకటేశ్వర స్వామి దేవాలయ బోర్డ్ మెంబర్ నరేష్ , మడ్ ఫోర్ట్ డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు రమేష్ గారు, వార్డ్ -2 డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు బాలరాజు , ఉపాధ్యక్షులు రఫీ , మరియు వార్డ్ -7 మహిళా అధ్యక్షులు సరిత కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనపల్లి హనుమంతరావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, వారు మాట్లాడుతూ. ప్రజా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నడుద్దాం, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని. పార్టీలో చేరుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు , కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిపై భూ కబ్జా ఆరోపణలు

**ఆధారాలు సమర్పించిన చామల అనుచరులు**

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆధారాలపై విచారణ**

**ఈనెల 13వ తేదీన కంప్లైంట్ వచ్చిందిసిఐ రాఘవేందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్19 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ, రాగన్నగూడ పరిధిలో, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్లాట్ కబ్జా చేసినట్లు కొందరు ఆరోపణలు చేశారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధి, రాగన్నగూడ రెవెన్యూలోని సర్వే నెంబర్ 500, 501లోని, ప్లాట్ నంబర్ 65లో 200 గజాల ప్లాట్ ను, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కబ్జా చేసినట్లు, నల్గొండ జిల్లాకు చెందిన రాధిక యాదగిరి రెడ్డి, కోర్ట్ రేఫెర్ ద్వారా ఏప్రిల్ 13వ తేదీన కంప్లైంట్ రావడం జరిగిందని ఆదిబట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పూర్తి విచారణ జరుగుతుందనీ, ఇరువురికి సంబంధించి పూర్తి ఆధారాలను సేకరించి, విచారణ జరుపుతున్నట్లు ఆదిబట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి, 2003వ సంవత్సరంలో 200 గజాలు కొనుగోలు చేసినట్లుగా డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. 2003 సంవత్సరం నుండి ఇప్పటివరకు, ఇంటి పన్ను, కరెంట్ బిల్లు, వాటర్ బిల్లుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడం జరిగిందనీ, 2005 సంవత్సరం నుండి అట్టి ఇంటిలో ఇతరులు అద్దెకు ఉన్నాట్లుగా ఆధారాలు సమర్పించడం జరిగిందని ఆదిబట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపరు

## చామల కిరణ్ కుమార్ రెడ్డి పై వస్తున్న ఆరోపణ సరైనదికాదు

**ఉద్దేశపూర్వకంగా కొందరు వ్యక్తులు ఆరోపణలు చేస్తున్నారు**

**తప్పుడు ఆరోపణలు చేయడం పద్ధతి కాదు**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి**




అబ్దుల్లాపూర్ మెట్టు, రాగన్నగూడెం సర్వే నంబర్ 501లో ప్లాట్ కబ్జా చేశారని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పై కొందరు వ్యక్తులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చింత మధుసూదన్ రెడ్డి అన్నారు. రాగన్నగూడలో ఇంటి జాగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2003వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. ఇట్టి స్థలంలో అన్ని అనుమతులతో ఇంటిని నిర్మించుకొని నివాసం ఉండడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన ఆధారాలు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి పన్ను, కరెంటు బిల్లు, నల్లబిల్లు సంబంధిత పత్రాలు అధిపట్ల సీఐకి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. కంప్లైంట్ దారుడు కోర్ట్ రిఫర్ తీసుకురావడం జరిగిందని, ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తి విచారణ చేపట్టి కోర్టుకు రిపోర్ట్ ఇస్తామని, మా విచారణలో చామల కిరణ్ కుమార్ అనే వ్యక్తి 2003 సంవత్సరంలోనే ప్లాట్ కొనడం జరిగిందని, పిర్యాదు దారుడు 2015 సంవత్సరంలో ఇంటి స్థలం కొన్నాట్లుగా తెలపడం జరిగిందని అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్లాట్ నంబరుకు, పిర్యాదుదారుడి ప్లాట్ నెంబరుకి సంబంధం లేదని పూర్తి స్థాయి విచారణ జరిపి కోర్టుకు నివేదిక అందచేస్తామని అన్నారని, అప్పటివరకు నేర ఆరోపణలు చేయడం సరైనది కాదు అని పోలీసులు తెలపడం జరిగిందని, చిలుకా మధుసూదన్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన మహిళ తప్పుడు పత్రాలతో కోర్టు రిఫర్ కేసు తీసుకువచ్చి సదరు ప్లాటు మాదేనంటూ, కిరణ్ కుమార్ రెడ్డి కబ్జా చేశాడని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సరైన పత్రాలు ఇవ్వకుండా నకిలీ పత్రాలతో కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని, చిలుక మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఇంచార్జ్ మంకాల దాసు, భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నుంచి మురికి తీసీ ఎత్తడం మరిచారు



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్19 (వాయిస్ టుడే) మున్సిపాలిటీ పాత బస్టాండ్ రోడ్డు డ్రైనేజీ నుంచి తీసిన మురికి చెత్తన కుప్పను, వారం రోజులైనా చెత్తను ఎత్తకపోవడంతో, ఇళ్ల మధ్య ఉండడంతో దుర్వాసన, దోమలు రావడం జరుగుతుందని కాలనీవాసులు వాతున్నారు. గత వారం రోజుల క్రితం తీసిన డ్రైనేజీ మురికిని మున్సిపాలిటీ సిబ్బంది మర్చినట్లుగా తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరడం జరిగింది.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఆదివారం నామినేషన్ దాఖలు

**ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు**

**నామినేషన్ ప్రక్రియలో పెద్ద ఎత్తున పాల్గొనాలి**

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఈనెల 21న ఆదివారం భువనగిరి పట్టణంలో వేలాది మంది నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున నామినేషన్ వేయడం జరుగుతుంది. ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయానికి సంకేతాలు తెలపాలని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు.

# గరుడ ప్రసాదం కొరకు బారులు తీసిన జనం

**చిలుకూరు బాలాజీ ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**గరుడ ప్రసాదం కోసం తప్పని తిప్పలు**

**గంటలపాటు రోడ్లపై నిలిచిపోయిన వాహనాలు**

**పలుమార్గాల్లో దారి మళ్లింపు**



బండ్లగూడ జాగిర్, ఏప్రిల్ 19,వాయిస్ టుడే :- చిలుకూరు బాలాజీ ఆలయంలో అందించే గరుడ ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు శుక్రవారం ఉదయం నుండి పెద్ద సంఖ్యలోతరలి వెళ్లారు.గరుత్మంతునికి పెట్టే నైవేద్యాన్ని సంతన లేమి వారికి ప్రసాదంగా అందిస్తారు.ఈ ప్రసాదం తిన్నవారికి సంతానం కలుగుతుందని భక్తులలో గట్టి నమ్మకం.పవిత్రమైన ప్రసాదం కోసం ఆడపడుచులు పెద్దసంఖ్య లో రావడంతో చిలుకూరు బాలాజీ దేవస్థానం చరిత్ర మరింత చర్చనీయాంశంగా మారింది.

**ట్రాఫిక్ అంతరాయం:-**

మెహదీపట్నం నుండి కాళీ మందిర్ అప్ప జంక్షన్ మీదుగా చిలుకూరు బాలాజీ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు రావడంతో ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో నార్సింగి లా అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు కలిసి దారి మళ్లించి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏసీపీ రమణ గౌడ్ ఆదేశాల మేరకు, సీఐ హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ పోలీసులు,ట్రాఫిక్ ఎస్ ఐ రాజేష్ గౌడ్, సిబ్బంది కలిసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.



## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి : ఏప్రిల్ 19(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం చందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి డాక్టర్.జి.రంజిత్ రెడ్డిని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ యాదవ్,సునీత ప్రభాకర్ రెడ్డి,జేరిపేటి రామచందర్ రాజు, డివిజన్ అధ్యక్షులు అలీ, నల్ల సంజీవ రెడ్డి, ఇలియస్ షరీఫ్, వీరందేర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యారాజన్, యువ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, మైనారిటీ చైర్మన్ అజీమ్, ఓబీసీ హరి, గౌస్, మహిళలు, యువకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శుక్రవారం పలు వివాహాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

– ఇబ్రహీంపట్నం (వాయిస్ టుడే)



## యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

**ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్ పల్లి : ఏప్రిల్ 19(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గంలోని జేఎన్టీయూ నుండి హైటెక్ సిటీ రోడ్డు 3వ పేస్ ఎదురుగా భవిరెడ్డి భూశంకర్ దంపతులు నూతనముగా ఏర్పాటుచేసిన టీటైమ్ పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి శుక్రవారం షాపుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని , రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు యువత స్వయం ఉపాధికై రుణాల రూపేనా సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , కలిగినిడి ప్రసాద్, అంజి, పులగం సుబ్బు, షణ్ముఖ, సామన రాజు,వెంకటేశ్వరరావు, బాల కోటేశ్వరరావు, శేఖర్, అనిల్, చిన్నం దేవ సహాయం , సుబ్బారావు (సుబ్బు ),తోట మురళి మరియు భూశంకర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## నూతన రెస్టారెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంబి మండి మరియు రెస్టారెంట్ ను చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురు చరణ్ దూబే, నాగరాజు, రామరాజు, నరేందర్ బల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.

## నివేదిత గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మర్రి

**వార్డులలో సమావేశాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




కంటోన్మెంట్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ నియోజక వర్గం వార్డు 7 , తిరుమలగిరి ఓల్డ్ గాంధీ నగర్ లో కంటోన్మెంట్ మాజీ బోర్డు మెంబర్లు శ్యాం కుమార్, భాగ్యశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు కాంటోన్మెంట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న సేవలను కొనియాడుతూ, ప్రస్తుతం కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్వర్గీయ సాయన్న కూతురు నివేదితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు మెంబర్లు శ్యాం కుమార్, భాగ్యశ్రీ , బి ఆర్ ఎస్ నాయకులు యశ్వంత్ కుమార్, రాజిరెడ్డి, చిన్న, సురేష్, డామి, దుర్గాప్రసాద్, సోమయ్య, సువర్ణ సుష్మలత ,సోనీ, లత ,రజిని, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మల్కాజ్ గిరిలో విజయం తథ్యం

**ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే చెరువుల కబ్జాలను అవినీతి, అక్రమాలను బయటకు తీస్తాం**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి, ఏప్రిల్ 19(వాయిస్ టుడే) మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తద్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీలో ఎన్నికల ప్రచారానికి శుక్రవారం ఆమె శ్రీకారం చుట్టారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్ఐ జి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఓయూ విసి రవీందర్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారు

**గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి**

**పలువురి అధికారుల డిమాండ్**



సికింద్రాబాద్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని పలువురు అధికారులు డిమాండ్ చేశారు. ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ రవీందర్ గత మూడేళ్లగా అసోసియేషన్ను పూర్తిగా నిర్వీర్యం చేసి, అసోసియేషన్ లేకుండా చేశారని ఆరోపించారు. 2022 సంవత్సరం నుంచి ఓయూ డైరీలో సైతం అసోసియేషన్ సభ్యుల పేర్లు తొలగించారని గుర్తు చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశామని చెప్పారు. అసోసియేషన్ ఉనికి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్వయంగా వచ్చి తమ సమస్యపై వీసీతో చర్చించారని చెప్పారు. కొంత మంది అసోసియేసన్ కావాలని, కొంతమంది వద్దని చెబుతున్నారని వీసీ వారితో చెప్పారని పేర్కొన్నారు. అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసి, ఏకగ్రీవం తీర్మానం చేసుకుని తనవద్దకు తీసుకువస్తే పది రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ తరువాత తాము సమావేశమై, తీర్మానం కాపీని అధికారులకు అందజేసి నెల రోజులపైనే అవుతున్నా ఇప్పటికీ ఎవరూ స్పందించడం లేదని పలువురు అధికారులు వాపోయారు. దీనిపై రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణను సంప్రదించగా, అనుకూలంగా స్పందించి, ఫైల్ను వీసీ అప్రూవల్కు పంపించారని చెప్పారు. అయినా, దానిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేవలం ఒకరిద్దరు అధికారుల మాటలు విని, ఈ ఫైల్ను పక్కకు పెట్టారని ఆరోపించారు. సుమారు గత 25 ఏళ్లకు పైగా ఒకే చోట పనిచేస్తున్న అలాంటి అధికారులను ముందు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల్సిన ఉన్నతాధికారులు ఒకరిద్దరి మాటలు పట్టుకుని వేలాడడం సరికాదన్నారు. తక్షణమే అసోసియేషన్కు ఎన్నికలు నిర్వహించాలని కోరారు లేనిపక్షంలో తాము ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

## ఎన్ఐఎన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) లో శనివారం డా. బిఆర్. అంబేద్కర్, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. కాశీం, ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత, సైంటిస్టు భానుప్రకా ష్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొ. కాశీం మాట్లాడుతూ దేశంలోని మెజార్టీ వర్గాలు మైనార్టీలు, ఎస్సీ ఎస్టీలు, మహిళల హక్కుల కోసం మహనీయులిద్దరూ తమ జీవితాంతం పోరాడారని తెలిపారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఇద్దరూ భిన్న సిద్ధాంతాలు కల్గి ఉన్నప్పటికి అణగారిన వర్గాలకు ఓటు హక్కు రిజర్వేషన్ల కోసం కలిసి పని చేశారని పేర్కొన్నారు. కావునా ఆ మహనీయుల స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేడుకల కన్వీనర్ ఎస్. లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. హరినారాయణ, ఎస్సీ ఎస్టీ లైజన్ ఆఫీసర్ డా. ఎన్. అర్లప్ప, ఎన్ఐఎన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, సైంటిస్టులు పాల్గొన్నారు.

## ఓయులో కొనసాగుతున్న టెక్నోస్మానియా

సికింద్రాబాద్, ఏప్రిల్ 19(వాయిస్ టుడే ప్రతినిది): ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న టెక్నోస్మానియా 2024 వేడుకలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఐడియా ప్రజెంటేషన్, మోడల్ మేకింగ్, క్రాస్ వర్డ్, ట్రెజర్ హంట్, క్విజ్, శారీ స్వాగ్ తదితర పోటీలు జరిగాయి. 'ఇన్నోవేషన్స్ ఇన్ ప్రాసెస్ ఇంజినీరింగ్ అండ్ న్యూట్రిషన్ ఆఫ్ ఫుడ్' అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ బీవీఎస్ ప్రసాద్, 'ట్రెడ్స్ ఆఫ్ కంటిన్యుటీ ఎవాల్యుయేషన్ ఇన్ టెక్స్టైల్స్' అనే అంశంపై డాక్టర్ పుష్పలత క్యాతం అతిథి ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో అలరించారు. అనంతరం సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమేష్ కుమార్, ప్రొఫెసర్లు బసవరావు, రాజం, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఏ. పరుశురాం, డాక్టర్ పరమేశ్వర్లు, డాక్టర్ ఐలయ్య, డాక్టర్ వి. భాస్కర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనిత, స్టూడెంట్ కోఆర్డినేటర్లు రేగ శ్యాంసుందర్, మాదవి, ఆకాశ్, అఖిల, ముఖేశ్, సాహిత్య, సూరిదుర్గ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు..

## కిషన్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తీరుతారు: పిట్టా శ్రీనివాసరెడ్డి



సికింద్రాబాద్ నియోజక వర్గ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తీరు తారు అని కిషన్ రెడ్డి కి హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి కితాబు ఇచ్చారు. శుక్రవారం రోజు కిషన్ రెడ్డి నామినేషన్ వేసిన సందర్భం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ముగిసిన తరువాత ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ ములుగు జిల్లా లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి ల తో కలిసి శంఖు స్థాపన చేయాలని కోరారు. ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండలం కేంద్రం లో గిరిజన ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ కి అనుబంధంగా జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, వాజేడు వెంకటా పురం కి కేంద్ర ప్రభుత్వం తరుపున ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నీ పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్



మాసాయిపేట : మాసాయిపేట మండలంలోని మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ అలీ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అటువంటి వృత్తిని చేపట్టి ఎందరో విద్యార్థులను గొప్ప వారిగా తీర్చిదిద్దారని, ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు, తపస్ రాష్ట్ర బాధ్యులు ఆర్వి రామారావు , దుబాషి భాస్కర్, తపస్ మాసాయిపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి,సంతోష్ కుమార్, కడప జిల్లా బాధ్యులు మంగ నరసింహులు, సుజాత తదితరులు పాల్గొన్నారు

# పొన్నం.. దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయ్

**నిన్ను చూసి నీ పార్టీ నాయకులు కూడా భయపడి దగ్గరకు రావడం లేదు**

**బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నేతలు**



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే): గత కొద్దిరోజులుగా బీజేపీపైన, బండి సంజయ్ పైన మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. ఇకనైనా పిచ్చి వాగుడు మానుకోవాలని హెచ్చరించింది. పొన్నం తీరును చూస్తే ఆయనకు మతి తప్పినట్లుందని, వెంటనే మంచి డాక్టర్ కు చూపించి ట్రీట్ మెంట్ ఇప్పించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించింది. పొన్నంకు దమ్ముంటే ఆయనే నేరుగా పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని సవాల్ విసిరింది. ప్రజల్లో ఎవరికి ఎక్కువ ఆదరణ తేలిపోతుందని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ తరపున పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ డి.శంకర్, కార్పొరేటర్ రమణారెడ్డి తదితరులు కరీంనగర్ కల్టెకరేట్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, బొడిగే శోభ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ మా పార్టీపైన, బండి సంజయ్ పైన అవాకులు చవాకులు పేలుతున్నడు. మైక్ దొరికింది కదా. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు. మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాననే సోయి కూడా మర్చిపోయి బజారు మనిషిలా వాగుతున్నడు. చివరకు న్యాయ స్థానాలపైన కూడా ఆరోపణలు చేస్తున్నడు. లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇయ్యగానే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చిందని అంటున్నడు. శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇచ్చింది సుప్రీంకోర్టు.బెయిల్ కు, బాండ్స్ కు సంబంధమేంది? సుప్రీంకోర్టుపైనే అవినీతి ఆరోపణలు చేస్తున్నడంటే ఏమనాలి? వెంటనే సుప్రీం కోర్టు పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని నోటీసులు జారీ చేయాలని అభ్యర్థిస్తున్నా అన్నారు. పొన్నం ను చూస్తే జాలేస్తోంది. ఏ సర్వే చూసినా బండి సంజయ్ బంపర్ మెజారిటీతో గెలవబోతున్నడని తేలడంతో పొన్నంకు ఫ్రస్టేషన్ ఎక్కువైంది. అందుకే కరీంనగర్ నుండి అభ్యర్థి ఎవరో కూడా తేల్చలేకపోతున్నరు. ఘోరంగా కాంగ్రెస్ ఓడిపోతే మంత్రి పదవికే ఎసరొస్తుందనే భయం పట్టుకుంది. అందుకే పిచ్చి పట్టినట్లుగా సైకో లెక్క మాట్లాడుతున్నడు. కాంగ్రెస్ నేతలకు నా సూచన ఆయనకు మంచి డాక్టర్ తో ట్రీట్ మెంట్ ఇప్పించండి అన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ముఖ్యంగా మంత్రిగా ఉన్నప్పుడు చేసే వ్యాఖ్యలు ఆదర్శంగా, హుందాగా ఉంటే ప్రజల హర్షిస్తారు. కానీ పొన్నం శ్రుతి మించి మీడియాలో హైలైట్ అయ్యేందుకు అడ్డగోలుగా ఎదుటి వారిపై ఆరోపణలు చేస్తూ సభ్యసమాజం అసహ్యించుకునేలా వ్యవహరిస్తున్నారు. పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్లాలంటే ఆ పార్టీ నేతలే భయపడుతున్నారు. చివరకు మీడియా వాళ్ళను కూడా తిడుతున్నాడు. పొన్నం ప్రభాకర్ ఇకనైనా బండి సంజయ్ పై అవాకులు చవాకులు మానుకోవాలి. ఆయనకు దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయాలి. అప్పుడు ప్రజలు ఎటువైపు వుంటారో, ఎవరికీ ప్రజాభిమానం వుందో తేలిపోతుంది అన్నారు.



## మరో సారి అవకాశం ఇవ్వండి: కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడిగా తనకు మరో అవకాశం ఇవ్వాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సికింద్రాబాద్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు లక్ష కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంత వరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృదా చేయకుండా ప్రజలకోసం పనిచేశాని చెప్పారు. చివరి శ్వాసవరకు బీజేపీ జెండా కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ కు డిపాజిట్ కూడా దక్కదని విమర్శించారు. కాంగ్రెస్పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.



## ప్రజలందరూ ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలి: పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలందరూ ఆలోచించి బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం సికింద్రాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తన నివాసం నుండి ఎం.ఎల్.ఏ లు తలసాని శ్రీనివాస్ యాదవ్ , ముఠా గోపాల్ , మాగంటి గోపీనాథ్ , కాలేరు వెంకటేష్ లతో కలిసి వెళ్ళి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తాను ప్రజల మనిషి నని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చే నాయకుడి నని చెప్పారు. హైదరాబాద్ నగరంలో తాము అధికారంలో ఉన్న గత పదేళ్ల లో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలందరూ ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.




## వీసీ కొలకలూరి మధుజ్యోతికి ఉగాది పురస్కారం

సికింద్రాబాద్, ఏప్రిల్ 19(వాయిస్ టుడే ప్రతినిధి): ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతికి ఉగాది పురస్కారం వరించింది. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా అందించే ఉగాది పురస్కారాలలో భాగంగా శ్రీక్రోధినామ ఉగాది పురస్కారాన్ని గురువారం అందజేశారు. త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ చాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి ఇనాక్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త, ప్రముఖ సంఘ సేవకులు పబ్బ వైకుంఠం చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆమె తెలుగులో ఎంఏ, పిహెచ్డి లతో పాటు తమిళం, అనువాదంలో పీజీ డిప్లొమాలు సైతం పూర్తి చేశారు. 30 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం ఉన్న ఆమె పర్యవేక్షణలో ఇప్పటివరకు 13 మంది పిహెచ్డీలు, అయిదుగురు ఎంఫిల్ పూర్తి చేసి పట్టాలు పొందారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు. ఇటీవలే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అందించే ప్రతిభా పురస్కారాలలో భాగంగా ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని గత నెలలో స్వీకరించారు. ఆమెకు పురస్కారం రావడం పట్ల ప్రొఫెసర్ అనురాధ, ప్రొఫెసర్ వేణుగోపాల్రెడ్డి, డాక్టర్ ఎంఎస్ దుర్గాప్రవీణ్ తదితరులు అభినందించారు.

## నేడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ కరీంనగర్ కు రాక



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ శనివారం కరీంనగర్ కు రానున్నారు. ఉదయం10.30 ని. లకు హైదరాబాద్ నుండి బయలుదేరి 11.30 ని. లకు మైసమ్మగూడ, కొంపల్లిలోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల 13వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మధ్యాహ్నం 3:30 ని. లకు మంకమ్మతోటలోని స్వగృహంనకు చేరుకుంటారు. సాయంత్రం 5-00 గంటలకు కరీంనగర్ లోని వెంకట్ ఫౌండేషన్ (బాలగోకులం) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. మరుసటి రోజు (ఆదివారం) మంకమ్మతోటలోని స్వగృహంలో ఉదయం సివిల్ సర్వీసెస్ - 2023 ఫలితాలలో విజయం సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన నందాల సాయికిరణ్ (27వ ర్యాంకు), కొలనుపాక సహన (739 వ ర్యాంక్) లకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి సన్మానం చేస్తారు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో కలిసి అల్పార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11-00 లకు చింతకుంట, దాసరి విజయ కన్వెన్షన్ లో జరిగే శ్రీరామ్ అరుణశ్రీ - సుధాకర్ ల కుమార్తె అఖిల (హైకోర్టు న్యాయవాది) - మణికుమార్ ల వివాహ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం తిరిగి హైదరాబాద్ కు వెళ్తారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

### కార్మికుల వేతనాల కోసం బడ్జెట్ విడుదలైనా కార్మికులకు చెల్లించకుండా అడ్డుకుంటున్న ఆసుపత్రి అధికారులపై చర్యలు తీసుకొవాలి



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే): కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలనీ కోరుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ కు పిర్యాదు చేశారు. అనంతరం ఆసుపత్రి కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంకో వారం గడిస్తే వేతనాలు రాక మూడు నెలలు అవుతుందని అన్నారు. ఇంటి అద్దెలు చెల్లించలేకపోతున్నారు. ఇతర కిరాణ సరుకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ విడుదలైనా కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, కాంట్రాక్టర్ ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఆసుపత్రి ఏవో అధికారి ఉద్దేశపూర్వకంగానే కార్మికుల వెతల దానిలో నుండి కమిషన్ ఆశించి బడ్జెట్ విడుదలైన కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్మికుల వేతనాల గురించి ఏజిల్స్ సంస్థ సూపర్వైజర్లు మాట్లాడితే బడ్జెట్ విడుదలయింది, కానీ ఇవ్వలేకపోతున్నామని చెప్తున్నారుని అన్నారు.

తక్షణమే కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కార్మికుల వేతనాల కోసం విడుదలైన బడ్జెట్ను కార్మికులకు చెందకుండా అడ్డుకుంటున్న ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, ఏవో, ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు యూనియన్ అధ్యక్షులు అరుణ్, కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షులు శారదా కార్మికులు రాజు , అంజలి,కార్మికులు పాల్గొన్నారు.



## బిజెపి ఇంటింటి ప్రచారం

చందుర్తి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 19:పార్లమెంటు ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని బిజెపి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గెలుపు కోసం శు క్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ మోడీని మూడోసారి ప్రధాని చేయాలని అందుకోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం కమలం పువ్వు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకోజి సతీష్ కుమార్, పాటి సుధాకర్, ఫోంచెట్టి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు

### జమ్మికుంట సి ఐ వరగంటి రవి



వాయిస్ టుడే - జమ్మికుంట: హుజురాబాద్ నియోజవర్గం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి చౌరస్తా వద్ద జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ఎలక్షన్ కోడ్ లో భాగంగా కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి తనిఖీలో మద్యం సేవించి వాహనం నడిపే ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్టు జమ్మికుంట సిఐ తెలిపారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేసిన, మద్యం సేవించి వాహనాలు నడప రాదు అని అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇచ్చిన ఎడల వాహన యాజమానిపై కేసులు నమోదు చేస్తామని నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# గడప గడపకు పంచ న్యాయాలు,ప్రతి గడప తడుతాం

### బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

### కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తాం

### సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 19( వాయిస్ టుడే): తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన పంచ న్యాయాల గ్యారంటీ కార్డు ప్రతి గడపకు చేరే విధంగా కార్యాచరణ తీసుకున్నామని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాలను గడప గడపకు చేరే విధంగా మరియు బిజెపి,బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ శ్వేత పత్రం రిలీజ్ చేస్తానన్నట్టు చూశామని దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులు కాకుండా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సంజయ్ చేసిన అభివృద్ధి ఏమీలేదన్న సంగతి ప్రజలకు వివరిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఎంపిగా ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడిగా పూర్తిగా వైఫల్యం చెందాడని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కరీంనగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం వల్లనే కరీంనగర్ స్మార్ట్ సిటీ కి సెలెక్ట్ అయ్యిందని దాన్ని వినోద్ కుమార్ తీసుకువచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇవన్నీ ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, బొబ్బిలి విక్టర్,సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నేహాల్ అహ్మద్,కుర్ర పోచయ్య,జీడి రమేష్,దండి రవీందర్,లయక్,మేకల నర్సయ్య, ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, హసీనా, దన్న సింగ్, పొరండ్ల రమేష్, విద్యాసాగర్,కాంతయ్య,కూన దామోదర్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, షేహెన్న, నెల్లి నరేష్, శిల్ప, మాసుంఖాన్, జిలకర రమేష్, బషీర్, ఖలీల్, సిరాజొద్దిన్, ఇమామ్, సాయిరాం,సోహెల్,జమీల్,నేరెళ్ళ లక్ష్మణ్, శ్రీకాంత్ యాదవ్,మామిడి సత్యనారాయణ రెడ్డి,పున్న అనిల్, మంద మహేష్, ఇమ్రాన్,జమీల్,రాజ్ కోటి పాల్గొన్నారు.

## దర్బార్ బిర్యాని సెంటర్ని ప్రారంభించిన ఆది శ్రీనివాస్



చందుర్తి వాయిసు టుడే ప్రతినిధి ఏప్రిల్ 19:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో నిరుద్యోగి లింగంపల్లి అశోక్ ఏర్పాటు చేసుకున్న దర్బార్ బిర్యాని సెంటర్ ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. బిర్యాని సెంటర్ ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడం సంతోషకరమని, స్వయం ఉపాధి పొందుకోవాలని ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వం స్వయం ఉపాధి కి అండగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, భీమరాజు కనకరాజు, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అల్లెంకి సంతోష్ రాజ్

కరీంనగర్ ఏప్రిల్ 19(వాయిస్ టుడే )బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా కరీంనగర్ పట్టణానికి చెందిన అల్లెంకి సంతోష్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం రోజున నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకం తో బిజెపి కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సంతోష్ రాజ్ తెలిపారు. కరీంనగర్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి , ఇది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తానన్నారు.



## హుస్నాబాద్లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించండి

### పొన్నం మతి స్థిమితం లేకుండామాట్లాడుతున్నారు

### బండి సంజయ్ కు వినతి పత్రం ఇచ్చిన హుస్నాబాద్ తాజా మాజీ సర్పంచులు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే): హుస్నాబాద్ లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించాలని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కోరారు. కరీంనగర్ కు విచ్చేసిన పలువురు తాజా మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ ను కలిసి భారతీయ జనతా పార్టీలో చేరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత నుండి హుస్నాబాద్ నియోజకవర్గంసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ముఖ్యంగా మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పిచ్చి పిచ్చి చేష్టలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వెధవ, ముండాకొడకా అంటూ రాయలేని భాషలో బూతులు తిడుతున్నారు. సొంత పార్టీ నేతలు కూడా పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్లాలంటనే భయపడే పరిస్థితి నెలకొంది. తన వద్దకు వచ్చే వాళ్లను కూడా కొడుతూ భయపెడుతున్నారు. పొన్నం ప్రభాకర్ తీరును చూస్తుంటే ఆయన మతి స్థిమితం కోల్పోయినట్లుంది. ఆయన మెప్పు పొందేందుకు మరికొందరు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే తీరులో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి వారికి మానసిక చికిత్స అవసరమని భావిస్తున్నాం అన్నారు. కరీంనగర్ జిల్లా సమీపంలో ఎక్కడా మెంటల్ ఆసుపత్రి లేదు. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెంటల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందిగా మనవి అని పేర్కొనడం గమనార్హం.

## కరీంనగర్ పట్టణంలో 15.81 లక్షల డబ్బు స్వాధీనం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే): ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు హైఅలర్ట్గా ఉండి ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం ప్రారంభించారు. ఈ మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో లెక్కల్లో చూపని రూ.15.81 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజీవ్ చౌక్ సమీపంలోని దుర్గమ్మ గుడి వద్ద జనగాం సుమన్ కళ్యాణ్ వద్ద 81,900 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఐబీ చౌక్లో కోతిరాంపూర్కు చెందిన కోలా ప్రదీప్ నుంచి రూ.6,81,900, గీతాభవన్ చౌక్ వద్ద మానకొండూరుకు చెందిన నల్లి భాస్కర్ వద్ద రూ.1,11,900 స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో కరీంనగర్ పట్టణం కట్టరాంపూర్కు చెందిన గాండ్ల సురేష్ వద్ద రూ.2 లక్షలు దొరికాయి. అధికారులు మాట్లాడుతూ ప్రజలు డబ్బు తీసుకెళ్ళినట్లైతే తగిన ఆధారాలు దగ్గర ఉంచుకోవాలని లేదంటే డబ్బు స్వాధీనం చేసుకుని సంబధిత శాఖ అధికారులకు అప్పచెప్పడటం జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్య క్రమశిక్షణ ఉంటే అవయవాలు భద్రం

### నగర మేయర్ వై.సునీల్రావు

### మెడికవర్ ఆధ్వర్యంలో వరల్డ్ లివర్ డే




కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( వాయిస్ టుడే): మనిషి ఆరోగ్య క్రమశిక్షణ పాటిస్తే అన్ని అవయవాలు భద్రంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితం గడపడం సాధ్యపడుతుందని నగర మేయర్ వై.సునీల్రావు అన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆహారం మితంగా తీసుకుంటూ ప్రతి రోజు ఒక గంట వ్యాయామం చేయాలన్నారు. ముఖ్యంగా లివర్ పనితీరును బట్టే శరీరంలోని జీవక్రియలు, జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తాయన్నారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ప్రజల ఆరోగ్యం కోసం తమ వంతు బాధ్యతగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ దిలీప్రెడ్డి మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె, మెదడు తర్వాత అతి ముఖ్యమైన అవయవం లివర్ అన్నారు. అతిగా ఆల్కహాల్ సేవించడం వల్ల లివర్ దెబ్బతింటుందని తెలిపారు. హైదరాబాద్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని స్పెషాలిటీ వైద్యులు మెడికవర్లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి జుంబాపై శిక్షణతో పాటు ప్రదర్శన నిర్వహించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేచినేని వనజ%-%అశోక్రావు, మేచినేని పవన్రావు, వైద్యులు డాక్టర్ వినయ్కుమార్, డాక్టర్ ఉపేందర్రెడ్డి,డాక్టర్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్

పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్.19 (వాయిస్ టుడే) గోదావరిఖని: బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కలెక్టర్ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే లు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, తో కలిసి (రెండు సెట్ లు) దాఖలు చేసిన కొప్పుల ఈశ్వర్ అనంతరం ఈ రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉషా, కొప్పుల ఈశ్వర్.

కోటి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చిన ప్రభుత్వం బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ వచ్చింది అన్ని ఆగినయ్, బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం సస్యశ్యామలం అయింది. రైతులకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని తెలుపుతూ ప్రతి గ్రామం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, బీ ఆర్ ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వం, తొక్కుతం, మానవ బాంబు ఐతం, పేగులు మెడల వేసుకుంటం అనే మాటలు సిఎం స్థాయి నాయకుడు అనవచ్చా అన్నారు. ఇలాంటి దౌర్జన్యాలు అరికట్టడానికి బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావాలి. పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

## వేం నరేందర్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా వరంగల్ కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క భాస్కరరావు మరియు వరంగల్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు బెడిద వీరన్న రామ్ చరణ్ యువశక్తి వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి బొక్క నిరంజన్ అయన కు పుష్ప గుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఏప్రిల్ 24 నుండి 26 వరకు రామాపురంలో గుర్రప్ప జాతర , విగ్రహ ప్రతిష్టలు, మహా అన్నదానం

### ముస్తాబవుతున్న గుడి, యాగశాల



సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, రామాపురం గ్రామంలో ఉర చెరువు వద్ద ఉన్న పురాతన ఊడల మర్రిచెట్టు వద్ద, ఊర చెరువు పక్కన,నూతనంగా నిర్మించిన బాల గుర్రప్ప స్వామి, గంగమ్మ ,చౌడమ్మ, శ్రీకృష్ణ ,లక్ష్మీ ,సరస్వతి , నందీశ్వరుడు, పోతురాజు ల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 24 నుండి 26 వరకు జరుగుతుందని దేవాలయ నిర్మాణ గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి , తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ అర్చకుల, శిష్య బృందం,వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితుల సమక్షంలో ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఏప్రిల్ 26న స్థిర ప్రతిష్ట మహోత్సవం తదుపరి మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.



## నవవధువుకు పుస్తే మట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్

వాయిస్ టుడే/ మర్కుక్ / ఏప్రిల్ 19: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన దుబ్బాసి యాదవ్వ,మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్,ఈ సందర్భంగా పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులు ఎంపీపీ పాండు గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు అలాగే గ్రామంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపీపీ పాండు గౌడ్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో కర్రోల్ల నర్సింలు, దుబ్బాసి బాలయ్య, మల్లయ్య, బాలకృష్ణ, బిక్షపతి, స్వామి, నర్సింలు, నర్సయ్య, బాబు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ నవ క్రాంతి పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిగా సిలివేరి ఇంద్ర గౌడ్



వాయిస్ టుడే/ సిద్దిపేట జిల్లా / ఏప్రిల్ 19 : హైదరాబాద్ లో స్టేట్ ఆఫీస్ లో నేషనల్ నవక్రాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు చేతుల మీదుగా బీఫారం తీసుకున్న సిలివేరి ఇంద్ర గౌడ్ మెదక్ ఎంపీ అభ్యర్థి అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన అధ్యక్షుడుకి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా వ్యతిరేకత ఓట్లతో విజయం సాధిస్తానని సిలివేరి ఇంద్ర గౌడ్ తెలియజేశారు.



## గౌడ సంఘం నూతన కమిటీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 19: బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . అధ్యక్షులు గా పులి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ గౌడ్, ప్రదాన కార్యదర్శి బొంగాని పర్శరాములు గౌడ్, సలహాదారు పులి లక్ష్మిపతి గౌడ్ , సలహాదారు కాసారపు మల్లేశం గౌడ్, కొశాదికారి బొంగాని అశోక్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గా బొంగాని అంజయ్య గౌడ్, పులి అంజయ్య గౌడ్, బుర్ర రాజయెల్లయ్య, బొంగాని బాలయ్య గౌడ్, పులి భూమయ్య గౌడ్, గడ్డం రాజేశం గౌడ్. ఈ సందర్భంగా బోయినపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ బోనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించిన కొదురుపాక గౌడ కులస్తులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 19: మండలం లోని కొదురుపాకలో గౌడ కులస్తుల కుల దైవమైన ఎల్లమ్మ తల్లికి ఆదివారం ఎల్లమ్మ బోనాలు తీస్తుండగా ఎల్లమ్మ బోనాల పండుగకు రావాలని కోరుతూ గౌడ కులస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము కలిసి ఆహ్వాన పలికారు ఈ కార్యక్రమంలో నాగుల వంశీ గౌడ్ ,తాళ్లపల్లి తిరుపతి గౌడ్ ,నాగుల అంజయ్య గౌడ్ ,గుండ్ల రాజేశంగౌడ్ ,నాగుల నరేష్ గౌడ్ లు ఉన్నారు.



## పదవి విరమణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 19: నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పని చేసిన ఎం. లక్ష్మారెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ పదవీ విరమణ చేశారు.. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించగ పదవి విరమణ సన్మాన సభలో తెలంగాణ రాష్ట్రసర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గాజర్ల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తన గురువుగారైనటువంటి లక్ష్మారెడ్డి పదవి విరమణ సమావేశానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ వారిముప్పై ఐదు ఏళ్ల సుదీర్ఘ సేవ అందరికీ మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, బన్నాజీ ,ఏ సీ జీ ఇ వెంకటేశ్వర్లు , స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బొల్గం శ్రీనివాస్, జిల్లాలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు, గసి కంటి శ్రీనివాస్,అనిల్ కుమార్ సదానందం,మొదలగు వారు పాల్గొన్నారు




## రంగసాయిపేటలో గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

వరంగల్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే): ఉత్సవాల్లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేటలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారిని చిన్న రథంపై గరుడ వాహన సేవలో భాగంగా ఊరేగించారు స్వామివారి రథానికి మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంగళహారతులు పట్టారు జైశ్రీరామ్ అని నామస్మరణ చేస్తూ రథం ముందు సాగారు ఉత్సవ నిర్వాహకులు స్వామివారి రథాన్ని ఊరేగిస్తూ ప్రజలలో భక్తి భావాన్ని చాటారు ఈ కార్యక్రమంలో ఆలయ కౌంటర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమణ శాస్త్రి అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు వద్దిరాజు రంగారావు సోదరులు ఉత్సవ కమిటీ బాధ్యులు వనపదాస్ కృష్ణ బొలుగొట్టు అనిల్ శిరీష్ శంకేసి అనిల్ పాలకుర్తి సుమన్ రవళి ప్రవీణ్ రాకేష్ రాజేష్ సోమ అనిల్ శ్రీనివాస్ వెంకటస్వామి సరిత సుజాత రమాదేవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిది నీతి లేని చరిత్ర

### బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్



హనుమకొండ 19 ఏప్రిల్ (వాయిస్ టుడే ప్రతినిధి) హన్మకొండ హంటర్ రోడ్డులో గల బిజెపి పార్లమెంటరీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ కడియం ది నీతిలేని చరిత్ర అధికారం, పదవి ఎక్కడ ఉంటే అక్కడ కడియం శ్రీహరి ఉంటాడు. రాజకీయ జన్మ ఇచ్చిన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పదవి నిలబెట్టుకున్నాడు. పదేండ్లు మంత్రి పదవి ఇచ్చిన టిడిపి అధ్యక్షున్ని బ్లాక్ మెయిల్ చేసి పైసలు తెచ్చుకుని పదవి కోసం టిఆర్ఎస్ లో చేరిండు. టిఆర్ఎస్ అధికారం పోగానే మళ్ళీ పదవి, పైసల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యకుండా కాంగ్రెస్‌లో చేరిండు.

కడియం శ్రీహరి మాటల్లోనే నీతి ఉంటది. చేతల్లో అంతా గబ్బు, గలీజు పనులే బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ టికెట్ ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచిండు. బీఆర్ఎస్‌లో ఎన్నికల ఖర్చు పేరిట పైసలు తెచ్చుకుని రాత్రికి రాత్రి కాంగ్రెస్‌లో చేరిండు. కడియం శ్రీహరి పైసలు కోసం చెయ్యని అవినీతి లేదు. పదవి కోసం చెయ్యని కక్కుర్తి పని లేదు. కడియం శ్రీహరి మాటలు, వేషాలు, ఆరోపణలు చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయి. మాదిగ జాతికి అడుగడుగునా అన్యాయం చేస్తున్నావని మాదిగ జాతి మొత్తం పార్టీలకతీతంగా నిన్ను ప్రశ్నిస్తుంటే.. దానికి సమాధానం చెప్పుకోలేని నీవు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నావు. నాడు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన సమయంలో కీలకంగా వ్యవహరించిన నీవు తదనంతర కాలంలో చంద్రబాబుకు సైతం వెన్నుపోటు పొడిచి పదవుల కోసం టీఆర్ఎస్ లో చేరావు. తాజాగా బీఆర్ఎస్ లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, డిప్యూటీ సీఎం పదవులను అనుభవించి కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పంచన చేరావు. నువ్వా నీతి నిజాయితీల గురించి మాట్లాడేది. ఏ వ్యాపారం చేయని నీకు ఈ పదేళ్లలో వచ్చిన ఆస్తులెన్ని ఎక్కడి నుంచి వచ్చాయి హైదరాబాద్ మై హెూం గేటెడ్ కమ్యూనిటీలో మీ ముగ్గురు బిడ్డల పేరున ప్లాట్లు ఉన్నది నిజం కాదా. వరంగల్లో ఏం వ్యాపారం చేశావని ఇంద్రభవనం లాంటి ఇల్లు, నీ కూతురు మహ్మద్ కావ్య నజీరుద్దీన్ల పేరున ఉన్న వ్యాపారాలు ఎక్కడివి అన్ని పార్టీలలో లబ్ధి పొందుతూ పదవులను అనుభవిస్తూ నిజమైన మాదిగ బిడ్డలను అణిచివేస్తూ పదవులను అనుభవించిన నువ్వా నన్ను విమర్శించేది.

మాదిగ నేతలకు అన్యాయం చేశావా లేదా దమ్ముంటే సమాధానం చెప్పు. వర్ధన్నపేటలో కుట్రలు చేసి నన్ను ఓడగొట్టావని నేను ఇదివరకే చెప్పాను. నిన్న నీ మాటల వల్ల అది నిజమని తెలిపోయింది. నా ఓటమిలో నీ పాత్రను నువ్వే ఒప్పుకున్నావు.వర్ధన్నపేట నియోజకవర్గానికి నేను 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి పోయి చూసి రండి. నేను అభివృద్ధి చెయ్యనిదే అనేక మీటింగ్ లో నన్ను పొగిడావా.

1994 లో స్టేషన్ ఘనపూర్‌లో నన్ను గెలిపించాలని జాఫర్ ఘడ్‌కి చేతక్ మీద వచ్చి బతిలాడింది నువ్వు కదా శ్రీహరి. మరోసారి నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తే నీ జాతకమంతా బయటపెడతా. ప్రతీరోజూ నువ్వు చేసిన ఘోరాలు, తప్పులను, నీవల్ల ఇబ్బందులు పడ్డ డాక్టర్ రాజయ్య విషయాలన్నీ బయట పెడుతున్నాడు. నీపై వస్తున్న విమర్శలను ఎదుర్కోలేక, నువ్వు, నీ బిడ్డ నాపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. 60 వేల రూపాయల జీతంతో పాథాలజిస్టుగా పనిచేసిన మహ్మద్ కావ్య నజీరుద్దీన్ .డ్రైవర్, సహాయకుడితో రోజూ ఇన్నోవా కారులో ఎలా ఉద్యోగానికి వెళ్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ మరియు వరంగల్ జిల్లాలా బిజెపి అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, SC మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కోండెటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రబారి మురళిధర్, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జ్ ప్రదీప్ రావు, పార్లమెంటరీ కన్వీనర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 20 ఏప్రిల్ 2024

## మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం

**- భాను ప్రకాష్ రావు**



వాయిస్ టుడే/ జగదేవపూర్ మండల్/ ఏప్రిల్ 19: సిద్దిపేట జిల్లా రాబోయే ఎంపీ ఎన్నికల్లో నీలం మధు అఖండ విజయం ఖాయమని కప్పర భాను ప్రకాష్ రావు అన్నారు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలు నెరవేరుతాయని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని రాబోయే ఎంపీ ఎన్నికల్లో దాదాపు 14 మంది కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తెలంగాణ లో గెలుస్తారని దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.

## ఆరోగ్య కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే) షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో ఆరోగ్య కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మరియు తదితరులు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన హాస్పిటల్ యాజమాన్యం.

## బిజెపిద, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది



వాయిస్ టుడే/ గజ్వేల్ / ఏప్రిల్ 19: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మైనాపల్లి హనుమంతరావు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే మరియు ఎలక్షన్ రెడ్డి మెదక్ జిల్లా డి సి సి బి మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ చెందిన బిజెపి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్స్ మరియు సీనియర్ నాయకులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వంటేరు నరేందర్ రెడ్డి యూత్ రాష్ట్ర కార్యదర్శి సర్దార్ ఖాన్ గజ్వేల్ మండలం పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి వర్గల్ మండల్ మాజీ ఎంపీపీ మోహన్ గజ్వేల్ మండల సేవాదళ్ అధ్యక్షులు చిట్కుల శివారెడ్డి గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ టౌన్ యూత్ అధ్యక్షులు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ సురేష్ పంజాల రాజు గౌడ్ మతిన్ శ్రీగిరి పల్లి కుమార్ గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ రంగనాయకుల స్వామి వారి రథోత్సవం



వాయిస్ టుడే/జగదేవపూర్ మండల్/ ఏప్రిల్ 19 : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రములోని శ్రీ రంగనాయకుల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాచారం కనిక మాట్లాడుతూ రంగనాయకుల స్వామి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రఘు పంతులు,మారుతి వెంకట్ నరసింహా రెడ్డి, మన్నే ప్రకాష్,రవి మన్నే వారి కుటుంబ సభ్యులు,నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర స్టాటిక్ సర్వలెన్స్ టీం పనితీరును పరిశీలించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్19: రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న ప్రాంతాల్లో చెక్పోస్టులను మరియు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా నిన్న భద్రాచలం,కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన SST బృందం పనితీరును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.అక్రమంగా డబ్బు,మద్యం రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్రమ మద్యం,నగదు రవాణా గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

# సీఎం పిఎఫ్ క్లెయిమ్ ఆన్లైన్ సెటిల్మెంట్ మ్యాడుల్ రూపకల్పన కోసం సమీక్ష సమావేశం



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్19) బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్ ద్వారా సెట్టిల్మెంట్ చేయుటకు సిబిడి ఏ సిసంస్థ అభివృద్ధి చేసిన సి-సి ఏ ఆర్ ఈ ఎస్ పోర్టల్ లో ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన కొరకు సమీక్షా సమావేశం జరిగింది. బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను ఆన్లైన్ ద్వారా సమర్పించే సి-డి ఏ సి సంస్థ అభివృద్ధి చేసిన సి-కెర్స్ పోర్టల్ లో ఫైనాన్స్ మాడ్యూల్ రూపకల్పన చేయుటకు కొరకు కావలసిన విధి విధానాలు సింగరేణి సంస్థ నుండి కావలసిన సమాచారం కోసం గురువారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి సంస్థ అధికారులతో సి- డాక్ (సి-డి ఏ సి) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ (పా) మరియు ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు.

ఈ సమావేశం లో బొగ్గు గని కార్మికుల మరియు ఉద్యోగుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను త్వరగతిన సెటిల్ చేయుటకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల అన్నింటిలో సి-డాక్ సంస్థ, బెంగుళూరు వారి ద్వారా అభివృద్ధి చేసిన సి-కేర్(సి-సి ఏ ఆర్ ఈ ఎస్) పోర్టల్ లో సింగరేణి ఉద్యోగుల జీతం నుండి రికవరీ అయిన సిఎంపిఎఫ్ మరియు పెన్షన్ పైకమును ఆన్లైన్ లో నేరుగా సిఎంపిఎఫ్ లెడ్జర్ కార్డ్ లో పోస్టింగ్ చేయటానికి వీలుగా ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన విధి విధానాలపై సుధీర్ఘముగా చర్చించారు. ఈ ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన వివరాలను సి- డాక్ (సి-డి ఏ సి) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులకు, సింగరేణి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశం అనంతరం సి- డాక్ (సి-డి ఏ సి) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకముగా కలిసి సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కారం జరుగుతున్న విధానాన్ని మరియు ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన విధివిధానాలను వివరించారు. ఈ నూతన ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన లో సింగరేణి సంస్థ నుండి కావలసిన ఎలాంటి వివరాలనైనా సింగరేణి సంస్థ అంధించగలదని సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ , తెలిపారు. ఈ కార్యక్రమంలో సి-డాక్ ఈడి ఎస్.డి.సురర్షన్, సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి, జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(ఎఫ్&ఏ) ఎం.సుబ్బా రావు, సి-డాక్ జాయింట్ డైరక్టర్ మోహిత్ వేద్, ఎం.సిద్దార్ధ, సిఎంపిఎఫ్ఓ అసిస్టంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, ఏజిఎం(పర్సనల్) బెనెడిక్ట్ నికోలస్, డిజిఎం(ఐటి) హరి శంకర్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ , ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వర్, ఈఆర్పి అధికారులు వేణు గోపాల్, కే.ప్రవీణ్, వి.అనీల్ సి-కేర్స్ పోర్టల్ కొ ఆర్డినేటర్ సీతారాం, ఇతర అధికారులు, సిఎంపిఎఫ్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

వాయిస్ టుడే/ గజ్వేల్ నియోజకవర్గం / ఏప్రిల్ 19: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న గజ్వేల్ మండలం పరిధీలోన అక్కారం గ్రామమును సందర్శించిన డిప్యూటీ డి.ఎమ్.ఎచ్ఒ. శ్రీనివాస్ ఎమ్ .ఓ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీ గిరిపల్లీ బల్బీర్ సింగ్, ఏ.ఎన్.ఎమ్ శ్రీ దేవి , ఆశా కార్యకర్తలు నాగమణి, కవిత, సబ్.యునిట్ ఆఫిసర్ శ్రీనివాస్ గజ్వేల్, శ్రీనివాస్ డిప్యూటీ.డిఎమ్.ఎచ్ఒ. కూలీలకు ఓ.ఆర్.ఎస్ పాకెట్స్. పంపిణీని చేసారు. సరిపోయేంత పాకెట్స్ఇచ్చారు. హీట్ వేవ్, హీట్ స్ట్రోక్ గురించి అవగాహన కల్పించారు. వీరి వెంబడి పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లలిత ఉన్నరు..



## బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌కు తరలి వెళ్లిన పార్టీ నాయకులు

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే): పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి రామకృష్ణాపూర్ పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు, డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో వారు పెద్దపల్లికి బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, డాక్టర్ రాజారమేష్ లు మాట్లాడుతూ మాజీ సింగరేణి కార్మికుడు మాజీ మంత్రి ప్రజల మనిషి ప్రాంతం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎంలను క్లోజ్డ్ కంటైనర్ లలో జిల్లాలో వివిధ నియోజకవర్గాలకు తరలించిన జిల్లా ఎన్నికల అధికారి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 19 వాయిస్ టుడే: జిల్లాకు కేటాయించిన ఈవీఎం లను క్లోస్డ్ కంటైనర్ లో జుక్కల్, యెల్లారెడ్డి నియోజక వర్గాలకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం పోలిసు కార్యాలయం సమీపంలోని ఈవీఎం ల తరలింపును రాజకీయ పార్టల ప్రతినిధుల సమక్షంలో చేపట్టారు. ఈనెల 3 న ఇవిఎం ల మొదటి రాండమైజేషన్, ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేయగా నియోజక వర్గాలకు వాటి తరలింపును నేడు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈవిఎం యంత్రాలపై అపోహలను తొలగించి, పారదర్శకత తీసుకువచ్చేందుకు ఎన్నికల కమీషన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించిందని, ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారు. జుక్కల్ నియోజక వర్గానికి 318 చొప్పున బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 357 వివిప్యాట్ లను తరలిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎలారెడ్డి నియోగాజక వర్గానికి 337 చొప్పున బ్యాలట్,కంట్రోల్ యూనిట్లను,378 వివిప్యాట్ లను క్లోస్డ్ కంటైనర్ లో తరలిస్తున్నామన్నారు. కామారెడ్డి నియోజక వర్గానికి 33 చొప్పున బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, 372 వివిప్యాట్ లను కేటాయించామని , మరి 199 బ్యాలెట్ యూనిట్లు, 147 కంట్రోల్ యూనిట్లు, 71 వివిప్యాట్ లు జిల్లా కేంద్రంలో రిజర్వులో ఉంచుతున్నామన్నారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ దగ్గరుండి పర్యవేక్షిస్తూ రాత్రి వరకు ఆయా నియోజక వర్గాలకు గట్టి పోలిసు బందోబస్తు మధ్య తరలించనున్నారు. అక్కడకు చేరుకున్న తరువాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాములో భద్రపరుస్తారని కలెక్టర్ తెలిపారు.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తోట బాలరాజు

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 19 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా భారతీయ జనత OBC మోర్చా కామారెడ్డి జిల్లా కమిటీని నియమించడం జరిగింది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార, OBC మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాల్ రాజు తెలిపారు.

# 85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు కోసం ఈనెల 23వ లోగా బూత్ లెవెల్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 19 వాయిస్ టుడే 85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు కోసం ఈనెల 23 లోగా బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో ఇంటి నుంచి ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమత్తులపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 3 నుంచి 8వ తేదీ వరకు అధికారులు వారి ఇంటికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతిరోజు ఓటింగ్ వివరాలు బిఎల్వలు అధికారులకు సాయంత్రం తెలియజేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వేయడానికి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ కేంద్రం సంఖ్య, బి ఎల్ ఓ పేరు, సెల్ నెంబర్ రాయించాలని చెప్పారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు, విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు లేకపోతే కొత్తగా నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. తాగునీటి వసతి, తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులను పారదర్శకంగా చేపట్టడానికి మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. జూన్ 10లోగా అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రఘునాథ్ రావు, డిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, జ్యోతి, సరళ, స్వప్న, అధికారులు పాల్గొన్నారు.



## చల్ల వంశీచందర్ రెడ్డి నామినేషన్‌కు బయలుదేరిన కొల్లూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 19) మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లావంశీచంద్ రెడ్డి నామినేషన్ బయలుదేరిన నవాబుపేట్ మండలం కొల్లూరు గ్రామం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు బయలు దేరడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, వాసు యాదవ్, లంబ వెంకటయ్య ,నరసింహ చారి ,మాన్య నాయక్, ఎల్లయ్య ,జగన్, కృష్ణయ్య ,కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి ,వెంకటేష్, జహంగీర్, శ్రీను యాదవ్, అంజయ్య, పూర్ణయ్య, సత్యం, విజయ్, జన్యానాయక్, రంగా నాయక్ ,రత్నం తదితరులు ఉన్నారు.




## అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేయాలి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా పట్టణ కేంద్రంలోని దివ్య నగర్ లో గల హరిహర క్షేత్రం అయ్యప్ప టెంపుల్ ముందర భాగంలో గల 534సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమణకు గురి చేస్తున్నారని అట్టి భూమిని కబ్జా కోరల నుండి కాపాడి ఆ ప్రభుత్వ భూమిలో జిల్లాలోని నిరుద్యోగులందరికీ ఉపయోగపడే విధంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా పక్షాన శుక్రవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు నీ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంతం గణేష్, కత్తి నవీన్, దామ భూమేష్, దేవి రవి, అరుణ్, సప్పల రవి, సేపూరి సిద్ధార్థ, మణికంత, నిమ్మ గణేష్, బి రాజు, తదితరులు పాల్గొన్నారు



## నూతన ఈద్గా నిర్మాణ పనులకు శంకుస్థాపన

అశ్వాపురం ఏప్రిల్ 19:( వాయిస్ టుడే) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖదీర్, మైనారిటీ మండల యువత అధ్యక్షులు ఎస్.కె ఖాజా, రఫీ, జావీద్, నాగుల్ మీరా సాదిక్, అన్సారీ, గ్రామస్తులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు




రామకృష్ణాపూర్ ఏప్రిల్ 19 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ యువత జనం కోసం సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో గురువారం అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్ట్ పెట్టి పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసిన రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ జి.రాజశేఖర్ తెలిపారు. చట్టం విలేఖరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణం లో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా చూడాలని అనవసరంగా వాట్సాప్ , ఫేస్ బుక్ ఇతర సోషల్ మీడియాలో అభ్యంతర పోస్టులు పెట్టి రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్.ఐ జి.రాజశేఖర్ తెలిపారు.



## మహావీర్ బ్యాంక్ ప్రారంభోత్సవం

### పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 19 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పిల్లర్ నెంబర్ 87వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన మహావీర్ బ్యాంక్ ప్రారంభోత్సవా కార్యక్రమానికి కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు ఖరారు చేసిన మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 19) పాలమూరు/పార్లమెంట్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి , నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ అభిమాన జన యాత్రలో పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి , నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి క్లాక్ టవర్ దగ్గర ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు చల్ల వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ని గెలిపించుకొని ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో తోడుగా నీడగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే నాయకుడు కాబట్టి ఈ ప్రాంతం ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికలు తమ ఓటును హస్తం గుర్తుకు ఓటేసి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపిస్తారని పాలమూరు గడ్డ ప్రజలను కోరారు.

అనంతరం ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ అభ్యర్థిని నామినేషన్ దాఖలు ఖరారు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి, డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి, జితేందర్ రెడ్డి, మహబూబ్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం, ఎమ్మెల్యే, జనంపల్లి అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే, ఈర్లపల్లి శంకర్, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, వాకండి శ్రీహరి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఉబెదుల కోత్వాల్, జిల్లా యూత్ అధ్యక్షులు, శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి






కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 19,(వాయిస్ టుడే ప్రతినిధి) : లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డా. వివేకానంద్ రాజేంద్ర జదావర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎన్నికల ఖర్చుల వివరాల నమోదు, పర్యవేక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ లోక్ సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా చేసే ప్రతి ఖర్చును తప్పనిసరిగా లెక్కించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై అంతే ఫిర్యాదులు, ప్రచారం కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణీత సమయంలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, సి – విజిల్ యాప్ ల ద్వారా ఇప్పటివరకు 14 ఫిర్యాదులు అందాయని, ఎన్నికల నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికలలో చేయు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని తెలియజేయడం జరిగిందని, ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో 4 అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు, 2 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 46 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 56 షాడో పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వినియోగించే నగదు, మద్యం, కానుకల తరలింపును నియంత్రించే విధంగా తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో 1 కోటి 70 లక్షల 40 వేల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, చెక్ పోస్టుల వద్ద ఎల్లవేళలా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డిఎస్పీ లు సదయ్య,కరుణాకర్,ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సొంత వ్యాపారాలు చేసుకుంటూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చు కోవాలి

### బిఆర్ఎస్ నాయకులు రామ సహాయం కృష్ణకిషోర్ రెడ్డి
### సాయిచరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ ప్రారంభం



తొర్రూర్, ఏప్రిల్ 19 వాయిస్ టూడే: ఉద్యోగాల కోసం చూడకుండా ఎవరిపై ఆధారపడకుండా యువత స్వశక్తితో ఎదగాలని భారత రాష్ట్ర సమితి నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సాయి చరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ హెయిర్ కటింగ్ సెలూన్ ను రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో నూతన వ్యాపారాలతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, రావుల అనిల్ రెడ్డి, ఎం.డి. జలీల్, మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, గడీల పుల్లయ్య, కండక్టర్ వీరాస్వామి, లొకుంట్ల రాములు, తూర్పాటి రవి, మందుల యకయ్య, గట్టిగొర్ల సుధాకర్, మడిపల్లి గ్రామ నాయకులు, తొర్రూరు పట్టణ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయి చరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ యజమాని పోలేపల్లి స్వాతి రమేష్ లు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డిని శాలువా తో సన్మానించి ఆశీర్వాదం తీసు కున్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటుబడిన అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్ట్ చేసిన జిల్లా పోలీసులు

వాయిస్ టుడే : మిర్యాలగూడ ప్రతినిధి ఏప్రిల్ 19: వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ వద్ద నుంచి సుమారు 16 లక్షల 24 వేల విలువ గల 20 తులాల 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనము

**నేరస్థుడి వివరాలు:**

దేవరకొండ రాంబాబు, తండ్రి: రామదాసు, వయస్సు: 55 సం లు, కులము: నాయుడు, వృత్తి: పూల వ్యాపారం, నివాసము: FF6, C-బ్లాక్, బొంబాయి కాలనీ, విజయవాడ.

తేదీ: 10.04.2024 నాడు మిర్యాలగూడ-1 టౌన్ పరిదిలో గల శ్రీ మౌర చంద్ర శేఖర్, తండ్రి: అయోధ్యా తాము ఊరికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 50 వేల రూపాయలు దొంగలించినారు అని ఇచ్చిన పిర్యాదుకు గాను జరిపిన నేర పరిశోదనలో భాగముగా..

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టి ఈ రోజు అనగా తేదీ: 19.04.2024 నాడు ఉదయం అందాజ 07.30 గం లకు, రవి కుమార్, ఈదులగుడ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు అనుమానాస్పదముగా కనిపించదముతో అతనిని పిలిచి విచారించగా, అతను శ్రీ మౌర చంద్ర శేఖర్ ఇంట్లో తాను చేసిన దొంగతనముతో పాటు నేరాలను ఒప్పుకున్నాడు. పై నేరస్తుడు గతములో రెండు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో దొంగతనము చేసి, జైల్ జీవతము గడిపి యున్నాడు, చివరగా గుంటూరు CCS వారు అతను చేసిన దొంగతనాలకు గాను పట్టుబడి చేసి జైలుకు పంపగా, ఒక సంవత్సరము పాటు గుంటూరు జైల్‌లో గడిపి Jan-2024 చివరి వారములో బయటకు వచ్చినాడు. మరలా తన అవసరాల నిమిత్తం దొంగతనాలు చేయుట మొదలు పెట్టగా ఈ రోజు పట్టుబడి చేసి అరెస్ట్ చేయడం జరిగింది.

**జిల్లాలో దొంగతనాల నియంత్రణ చర్యలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు పటిష్ఠ నిఘా- జిల్లా ఎస్పి**

జిల్లాలో దొంగలను పట్టుకునటకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన JRMS (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.ఎవరైన అనుమానిత వ్యక్తులు తమ పరిసరాలలో కనిపిస్తే డయల్ 100 గానీ సంబంధిత పోలీసు స్టేషన్ పిర్యాదు ఇవ్వగలరు అన్నారు.

ఈ కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ G సుధాకర్, యస్.ఐ- రవి కుమార్ ,ఫింగర్ ప్రింట్స్ శివ, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, కోర్ మధు, గార్లను జిల్లా ఎస్పి అభినందించినారు .

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్19,(వాయిస్ టుడే ప్రతినిధి): ఈ నెల 23 మంగళవారం రోజున కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ జయంతి,ర్యాలీ సందర్భంగా విచ్చేస్తున్నా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కాగజ్ నగర్ మున్సిపల్ చైర్పర్సన్ షాహిన్ సుల్తానా మున్సిపల్ అధికారులు కు శుక్రవారం రోజున ఆదేశాలు జారీచేశారు. శానీటేషన్,తాగునీటి సౌకర్యం,వీది దీపాలు ఎర్పాటు చెయ్యాలని సూచించారు.హనుమాన్ జయంతి కి కాగజ్ నగర్ పురపాలక కౌన్సిల్ సభ్యులు భజరంగ్ దళ్ సభ్యులకు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిల్ సభ్యులు బంక శివ,జై చందర్ ,వనమాల రాము, వసీం , భజరంగ్ దళ్ సభ్యులు శివ గౌడ్, లెక్కల మురళి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా ఆత్మకూరు, అమరచింత మండలాల నుంచి చేరికలు

మక్తల్ ఏప్రిల్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ గాడి క్రిష్ణమూర్తి, అమరచింత మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు చుక్కా ఆశిరెడ్డి, సర్పంచులు చుక్కా లక్ష్మమ్మ, రామలింగమ్మ, శ్రీనివాస్ రెడ్డి, చలువారెడ్డి, ఇతర సర్పంచులు, ఆత్మకూరు పీఏసీఎస్ డైరెక్టర్లు, నేతలు, కార్యకర్తలు సుమారు 200 మందికిపైగా కాంగ్రెస్ లోకి చేరిక. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.

## మహేశ్వరంలో పిడుగుపాటుకు రైతు మృతి

### కొంగరకలాన్‌లో పిడుగుపాటు తాడిచెట్టు దగ్ధం



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్19 (వాయిస్ టుడే) మహేశ్వరం మండలం, తుమ్మలూరు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు, మారమోని జంగయ్య(42) శుక్రవారం సాయంత్రం, తన పొలంలో పుదీనా మడిలో పని చేస్తున్న సమయంలో వర్షం రావడం జరిగింది. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన పెద్ద శబ్దం వస్తు పిడుగు పడడం జరిగింది. పిడుగుపాటుకు పొలంలో పనిచేస్తున్న జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. హుటాహుటిన పొలంవదకు చేరుకున్న బుద్ధుడి కుటుంబ సభ్యులు, ఆస్పత్రికి తరలించాలన్న ప్రయత్నం వృధా అయిపోయింది. దీంతో మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.



**కొంగరకలాన్‌లో మరో ఘటన..**

ఇబ్రహీంపట్నం మండలం, కొంగరకలాన్ పరిధిలో తాటిచెట్టుపై పిడుగు పడి చెట్టు పూర్తిగా దగ్ధమైయింది. పిడుగు పడిన ప్రాంతంలో జన సంచారం లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని స్థానికులు తెలిపారు.

## బిఆర్ఎస్ ఖాళీ హస్తం వైపు అందరి చూపు



తొర్రూర్ ఏప్రిల్ 19 వాయిస్ టూడే: కొడకండ్ల మండల కేంద్రం లో వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి బారి చేరికలు,పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సీ- రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజక వర్గం లో బిఆర్ఎస్ పార్టీ ని భూ స్థాపితం చేసే దిశ గా అడుగులు వేస్తున్న ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి, నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సీ- రాజేందర్ రెడ్డి,విమర్శించిన వారే నేడు ఝూన్సమ్మ బాట లో నడుస్తాం అంటూ మంతనాలు,కొడకండ్ల మండలం లోని వివిధ గ్రామల బిఆర్ఎస్ సర్పంచ్ లు,ఎంపిటిసి లు, పార్టీ అధ్యక్షులు,వార్డు సభ్యులు,కార్య కర్తలు, సుమారు 300 మంది ఆ పార్టీ కి రాజీనామా చేసి నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సిరెడ్డి ఆధ్వర్యం లో కొడకండ్ల మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరి నీ కాపాడు కుంటాం,బిఆర్ఎస్ పార్టీ,కెసిఆర్ అనే మాట నియోజక వర్గం లో కనపడ కూడదు వినపడ కూడదు,నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సీ-రాజేందర్ రెడ్డి,కార్యక్రమం లో మండల అధ్యక్షులు సురేష్ నాయక్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ వేంకటేశ్వర్ రెడ్డి,రాజేష్ నాయక్,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జంతు శాస్త్రవేత్తగా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌గా రవీంద్ర రావు నియామకం



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్లలోని డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర సహాయ ఆచార్యులు బక్షి రవీంద్రరావుకు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.జంతు శాస్త్రంలో ఐ సి ఎం ఆర్ . ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్. డి. రఘునాథ రావు పర్యవేక్షణలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు యొక్క ఎగువ మరియు దిగువన గల రిజర్వాయర్లలో తిలాపియా చేప, మిగతా పెంపక చేపలపై కలిగించే ప్రభావం" గురించి చేసిన అధ్యయనానికి ఉస్మానియా యూనివర్సిటీ పీ హెచ్ డి. పట్టా ని ప్రకటించింది. బక్షి రవీందర్ రావు గత 26 సంవత్సరాలుగా వివిధ హోదాలలో విద్యాబోధన కొనసాగిస్తున్నారు, వివిధ జర్నల్స్ లో 10 పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. కృష్ణా నదిలో గల వివిధ చేపల వైవిధ్యం గురించి మరియు దక్షిణాసియా దేశాలలో నివసించే అస్థి చేపల గురించి పలు గ్రంథాలను ముద్రించారు. వివిధ జంతువుల గురించి ఆసక్తికర సమాచారాలను పత్రికల ద్వారా తెలియజేస్తుంటారు. బక్షి రవీందర్ రావుకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పియ్య చిన్నమ్మ, అధ్యాపక మరియు అధ్యపకేతర సిబ్బంది అభినందించారు.

# సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల కి మొదటి సారి వచ్చినప్పుడు కాంగ్రెస్ సమావేశంలో నేను ఏదో తప్పు చేసినట్టు వీడియోలు పెట్టారని, నా కార్యకర్తలు నేరుగా కలవవచ్చని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ నెలరోజులు గడవకముందే ప్రభుత్వం కూలిపోతుందని పిల్లి శాపాలు పెట్టారని,4 నెలలు కూడా గడవకముందే ప్రభుత్వం ఉండదని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టచ్ చేసి చూడండి అని అన్నారు.వాళ్ల పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మేము పోటీ చేయమని వెళ్లిపోతున్నారని, ఫోన్ ట్యాపింగ్ పార్టీ ,లిక్కర్ పార్టీ ,స్కాం పార్టీ అని ఒక్కొక్కరుగా బయటకు వెళ్తున్నారు.మీ పార్టీ నుండి వెళ్తున్నారా..మా పార్టీ నుండి వెళ్తున్నారా..282 పోలింగ్ బూత్ లు ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో 100 బూత్ లలో మెజారిటీ వచ్చింది..

మీ మీ పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలి.. సత్కరించుకుంటాం..వారికి అభివృద్ధికి ,వారి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.నాకు పార్లమెంట్ మెంబర్ గా మీరు అవకాశం ఇచ్చారు.నేను మోగొన్ని కాబట్టి పక్క నియోజకవర్గం పోయి పోటీ చేసి గెలిచా,నరేంద్ర మోడీ గుజరాత్ అయితే వారణాసి లో పోటీ చేసి గెలవలేదా.. కాంగ్రెస్ పార్టీ 2004 - 14 వరకు ప్రతి హామీ అమలు చేశాం. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసి లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం,500 కి గ్యాస్ అందిస్తున్నాం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..10 లక్షల ఆరోగ్య శ్రీ ఇస్తున్నాం..నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం.వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని,వచ్చే వానాకాలం పంట లోపు వరికి 500 బోనస్ ఇస్తాం ఎక్కడ కూడా అదనపు తూకం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.రైతులకు అవసరమైన ఆధునిక పనిముట్లు ఇవ్వడానికి చర్యలు చేపట్టాం..60 ఏళ్లలో 60 కోట్లు అప్పు ఉంటే ఈ 10 ఏళ్లలో 7 లక్షల కోట్లు అప్పు చేశారు..

బిల్లులు చెల్లించాల్సినవి 40 వేల కోట్లు ఉన్నాయి..ఎన్నికల తేదీ వస్తుంటే ఇష్టారీతిన ప్రోసిడింగ్స్ ఇచ్చారు..అవే లక్ష కోట్లు ఉన్నాయి.తెలంగాణ కి సంబంధించి ఒక్క విభజన హామీ ఇయలేదు..విద్యా సంస్థలు లేవు..,వైద్య సంస్థలు లేవు..ఒక్క టెక్స్ టైల్ పార్కు వస్తె దానిని వరంగల్ కి తీసుకెళ్లారు .వరంగల్ పోతుంటే ఆపలేని దద్దమ్మవి.. ఇప్పుడు నేతన్నల గురించి లేఖలు రాస్తున్నవా అని దుయ్య బట్టారు.చేనేత పై జీఎస్టీ విధిస్తే ఏం చేశావ్.. ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛా ఇస్తున్నాం.. దేశంలో నియంతృత్వనికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని రాహుల్ గాంధీ చెబుతున్నారు.మరోసారి మోడీ అధికారంలోకి వస్తె ప్రజాస్వామ్యం ఉండదు.. విశ్వగురువు పెరుమీద రాజ్యాంగంపై ప్రణాలికలు రచిస్తున్నారు..20 రోజులు ఎన్నికలు ఉన్నాయి. పోలింగ్ బూత్ ల వారీగా అందరూ శ్రమించాలి..ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు లేకుండా యాడ్ సబ్సిడీ పై ఆలోచిస్తున్నం..ఆర్థికంగా ఎదగడానికి నూతన విధానం తీసుకోస్తున్నాం .సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ కి మెజారిటీ ఇవ్వండి..తెలంగాణ ఉద్యమంలో మీ ఎంపిగా అలుపెరగని సాధన చేసిన మీ బిడ్డగా చెబుతున్న..282 పోలింగ్ స్టేషన్ లలో మెజారిటీ ఇవ్వండి.7 నియోజకవర్గాల్లో ఉన్న నేతలంతా మా నియోజకవర్గాల్లో మెజారిటీ తెచ్చుకుంటమంటున్నారు.. హుస్నాబాద్‌లో భరా భర్ మీకన్నా మెజారిటీ తెచ్చుకుంటా.మీరు అనుకుంటే సాధ్యం కానిది ఏంలేదు.. కాంగ్రెస్ ఎప్పుడు ఐపోయేది కాదు..కార్యకర్తలే బలం.. వినోద్ కుమార్ ఎవరి తోనైన చేతులు కలిపిండా..ఎవరి ఇంటికైనా వచ్చాడా..

**బండి సంజయ్ తల్లిని రాజకీయాల్లోకి తెస్తున్నాడు..**

బిడ్డ పుడితే నర్స్ కి చెప్పేవరకు తల్లికి తెలియదంటున్నాడు మూరుడు..తల్లి మాతృత్వం గురించి అవమానపరిచే విధంగా మన పార్లమెంట్ సభ్యుడు అంటున్నాడు.. ఆనాడు కేసీఆర్ నేను ఇన్ని యాగాలు చేసిన ,ఇన్ని పూజలు చేసిన నాకన్నా హిందూ బొందిగల్లు అంటే దాని రాజకీయం చేసి గెలిచినవ్..

ప్రసాద్ స్కీమ్ ద్వారా వేములవాడ , కొండగట్టు , ధర్మపురి ,కాళేశ్వరం కి నిధులు ఎన్ని తెచ్చినవ్..? ఒక్క విద్యా సంస్థ అయినా తెచ్చినవా..నేను ఓడిపోయినా..లీడర్ లాగా ఉన్న..నువ్వు ఓడిపోతే కుక్క కూడా దేకదు అని చెప్పిన . తల్లి మాటలే.. నీకు రాజకీయ సమాధి కాబోతుంది..అలాంటి వారికి ఓట్లు వేయకండి.. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు.సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరున్నా గెలిపించాలి..దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు పోరాడాలి.కాంగ్రెస్ పార్టీ అంటేనే దళిత బడుగు బలహీన వర్గాలకు , నిరుద్యోగులకు ,రైతులకు అండగా ఉండే పార్టీ.అనేక పథకాలను తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్. రిజర్వేషన్లు ,పనికి ఆహార పథకం ,సీలింగ్ చట్టం తెచ్చి భూములు పంచింది . అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేసింది..

**తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తల్లి సోనియా గాంధీ..**

గత 10 సంవత్సరాలుగా తెలంగాణ నీ పాలించిన పాలకులు చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్ర ప్రజల పైనా అప్పు మోపారు.. నిరంకుశంగా పాలిస్తూ నియంతృత్వ పోకడలతో పాలిస్తున్న వారిని గద్దె దించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అందరూ పని చేయాలన్నారు.వినోద్ రావు ఈ ప్రాంతానికి వెలగ బెట్టింది ఏమీలేదు.గతంలో పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉండి తెలంగాణ కోసం పోరాడారు.. టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు పాటుపడ్డారు..అంత్యోదయ కార్డులు తెచ్చారు.. రాజీవ్ నగర్ ,సంజీవయ్య నగర్ ,టెక్స్టైల్ పార్కు వరకు ఇళ్లు మంజూరు చేసింది కాంగ్రెస్..కేంద్రీయ విద్యాలయం ను సిరిసిల్లకు తెచ్చింది పొన్నం ప్రభాకర్..రైలు కుత పెట్టకపోతే నేను ఓటు అడగ అన్నారు వినోద్.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది రెట్టింపు ఉత్సాహంతో స్వేచ్ఛగా పనిచేయాలి.. ఈ ప్రాంతాన్ని ఏం అభివృద్ధి చేసావ్ కేటీఆర్,ఇసుక మాఫియా ,ల్యాండ్ మాఫియా మీరే ఎలారు..బతుకమ్మ చీరలకు 280 కోట్లు ఎందుకు బకాయిలు పెట్టావు కేటీఆర్.. నువ్వు అప్పులమయం చేస్తే మేము తెర్పడానికి కష్టపడుతున్నం..బతుకమ్మ చీరల బకాయిలు తీర్చే బాధ్యత మాది..312 కోట్లు వెచ్చిస్తే లక్ష ఎకరాలు సాగు అయ్యేది..బండి చెప్పేది తోంది..ఈ 5 సంవత్సరాల్లో ఏం ఒరగబెట్టవు..పద్మశాలిల ఆకలి చావులు కనిపించలేద.. ఎన్నికలు రాగానే పద్మశాలిల మీద ప్రేమ వచ్చింది..

**పద్మశాలి సమాజానికి.మోడీ ప్రభుత్వం ఎం చేసింది..**

కాంగ్రెస్ పార్టీని సజీవంగా బతికించిన పాత్ర మీది . ఎన్ని కష్టలున్న గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తున్నాం.. దేశంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలని పాంచ్ న్యాయ తెచ్చారు..బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రైతు దీక్ష అని దొంగ దీక్ష చేశారు .నల్ల చట్టాలు తెస్తే అనేక మంది రైతులు నిరసనలు తెలుపుతున్నారు.. బీజేపీ,బిఆర్ఎస్ బొమ్మ బొరుసు లాంటివన్నారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు ..ఇండియా కూటమికి అత్యధిక స్థానాలు ఇచ్చి రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి..ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి వచ్చే నెల 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి. 4 నెలల క్రితం నియంతృత్వ పాలనకు చరమగీతం పాడం. తుక్కుగూడ లో ప్రకటించిన పాంచ్ న్యాయ్ నీ ప్రజల్లోకి తీసుకోవాలి..బిఆర్ఎస్ రాష్ట్రంలో ఓడ్చుకుబెట్టుకుపోతుంది.. బిఆర్ఎస్ బజారులో పడింది..దేశంలో అవినీతి కూరుకుపోయింది..అందుకే నేను పోటుచేయనని కావ్య చెప్పింది..ఎమ్మేల్యేలు తన తో టచ్ లో ఉన్నారని చెప్తున్న కేసీఆర్ ముందు నీ ఎమ్మెల్యేలను కాపాడుకో.

**సిరిసిల్ల కి ఏం చేశారు..9 వ ప్యాకేజీ లో నీళ్ళు తేలేదు..**

నేతన్నలకు చీరల బకాయిలు ఇయ్యలేదు..మున్సిపాలిటీ కరెంట్ బకాయిలు పేరుకుపోయాయి..భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ దేశమంతా పాదయాత్ర చేశారు..జన్ ధన్ ఖాతా ల ద్వారా 15 లక్షలు ఇస్తామన్నారు . ఇయ్యలేదు..2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇయ్యలేదు..ధరలు పెంచారు . మోడీ ప్రజా వ్యతిరేక పాలన నీ దించేద్దాం..ఇండియా కూటమి అధికారంలోకి రావాలి..మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం కల్పించాం..500 కి గ్యాస్ అందిస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం..

**సిరిసిల్ల లో మెజారిటీ రావాలి .**

ఈ ఎన్నికల్లో సిరిసిల్ల నుండి మెజారిటీ తీసుకొని వస్తె వచ్చే జడ్పీటిసి ,ఎంపిటిసి , మున్సిపల్ ఎన్నికల్లో గెలవడానికి అవకాశం ఉంటుంది..4 నెలల్లో ప్రజా పాలన తీసుకొస్తూన్నాం.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటన రాబోతుంది .అభ్యర్థి ఎవరున్నా గెలిపించుకోవాలి..రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎక్కడ ఆగదు..ఆ బాధ్యత మాది..


రాష్ట్రంలో ఖజానా ఖాళీ చేశారు .నేతన్నలకు ,రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి..ధార్మిక , కార్మిక క్షేత్రంగా మాన ప్రాంతం వెలుగుతుంది..బండి సంజయ్ సిరిసిల్ల కి టెక్స్ టైల్ రాకుండా ఇతర జిల్లాకి పోయింది అంటే నీ వైఫల్యమే..ప్రసాదం స్కిమ్ అనే పథకం ద్వారా వేములవాడ ,కొండగట్టు ఆలయాలకు ఎందుకు నిధులు తేలేదు..కష్టాల్లో ఉన్నప్పుడు కార్మికుల దగ్గరకు ఎందుకు రాలేదు బండి సంజయ్ అని ప్రశ్నించారు.నేతన్నల కి విజ్ఞప్తి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచండి. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో జనాలు పాల్గొన్నారు.


# దళిత వాడకు రాని రాముడు.. అందరి వాడు ఎట్లా అవుతాడు

### నేటికీ అమ్మాపురంలో దళితులంటే కుల వివక్షతే..!

### కుల వివక్ష వ్యతి రేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక ధర్గయ్య







తొర్రూర్ ఏప్రిల్ 19 వాయిస్ టూడే: రాముడు అందరివాడు అంటూ ప్రచారం చేసుకోవడం కాదు దళితవాడకు రాని రాముడు అందరివాడు ఎట్లా అవుతాడని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా దర్గయ్య తెలిపిన వివరాల ప్రకారం శ్రీరామ నవమి జరిగిన మూడవరోజు పారువేట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని.. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో శ్రీరామనవమి రోజు శ్రీరాముని కళ్యాణం జరిగిన మూడవరోజు అనగా శుక్రవారం పారువేట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని... ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అన్ని బజార్లలో రాముడు సీత విగ్రహాలతో గల్లి గల్లి తిప్పుతూ నిర్వహించే కార్యక్రమాన్ని పారువేట కార్యక్రమం అంటారు ఇందులో భాగంగా దళితవాడకు రాముడు సీత విగ్రహాలను తీసుకురాకుండా గ్రామంలోని అన్ని బజార్లు తిప్పి దళితులను అవమానించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. శ్రీరాముడు అందరివాడు అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప నేటికి దళితులపై కుల వివక్ష తగ్గలేదని ఆరోపించారు. దళిత వాడకు పారువేట కార్యక్రమాన్ని తీసుకురాకుండా దళితులపై వివక్షత చూపిన పెద్దమనుషులను ఊరి నుండి తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. దళిత ప్రజలు గమనించి దళితుల హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కంప్యూటర్ యుగంల కూడా దళితులను అవమానించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మపురం గ్రామంలో రాముడు అగ్రకులాల వారికే చెందిన వాడిగా నేడు చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు. ఆరు వేట కార్యక్రమం దళితవాడకు రాకుండా చేసిన వారిపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించి అమ్మపురంలో జరిగిన తథంగంపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.